విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 24 ఆగస్టు 2025 8 పేజీలు

కార్మికులకు ఆరోగ్య బీమా

- మున్సిపల్ కార్మికుల కోసం ప్రమాద, ఆరోగ్య బీమా స్కీంను ప్రారంభించిన ముఖ్యమంత్రి
- 55,686 మందికి మేలు కలిగేలా యాక్సిస్ బ్యాంక్ శాలరీ అకౌంట్లు
- స్కీం కింద రూ. కోటి కవరేజ్
- తక్కువ ప్రీమియంతో ఆరోగ్య బీమా

విశాలాంధ్ర - పెద్దాపురం : మున్సిపల్ కార్మికులు, వారి కుటుంబాలకు సంక్షేమం, భద్రత అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దాపురంలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా ▶మిగతా 2లో..

త్యాగధనుడు సురవరం సుధాకర్‌రెడ్డి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం జీవితకాలం పోరాడిన త్యాగధనుడు సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్‌లో ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్ అధ్యక్షతన సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంతాపసభ జరిగింది. సభలో డేగా ప్రభాకర్ మాట్లాడుతూ అందరికీ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో పనిచేయడానికి స్ఫూర్తిని, ఉత్సాహాన్ని కలిగించిన మహోన్నత వ్యక్తి సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన మహబూబ్ నగర్ జిల్లాలో జన్మించి, కర్నూలులో విద్యాభ్యాసం చేస్తూ, ప్రజలు పడుతున్న కష్టాలు ఇబ్బందులు తొలగించడం పోరాటాల ద్వారానే సాధ్యపడుతుందని సమ్మి విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు నిర్వహించిన గొప్ప వ్యక్తి అన్నారు. నల్లగొండ జిల్లా నుండి రెండు సార్లు పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన సుధాకర్ రెడ్డి భారత

కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి ప్రధాన కార్యదర్శిగా తనదైన ముద్రను చూపిస్తూ ఏడు సంవత్సరాలు పని చేయడం ద్వారా ఈ దేశంలో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా పని చేస్తున్న సమయంలో వేలాది ఎకరాల భూములను పోరాడి పేదలకు దక్కించడంలో సఫలీకృత మయ్యారని, ఆయన జీవిత కాలమంతా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజల శ్రేయస్సు కోసం పనిచేశారని కొనియాడారు. ఆయన మన ముందు ఉంచిన ఆశయా లను, లక్ష్యాలను సాధించడమే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి అన్నారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఆయన చూపించిన మార్గంలో భవిష్యత్తు ఉద్యమంలో పనిచేయడం ద్వారా ఆయన మన ముందు వదిలి వెళ్ళిన ఆశయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శులు కురెళ్ళ వరప్రసాద్,అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, శాయన అభిలాష్ కుమార్, గొర్లి స్వాతి కొండేటి బేబీ, ఉప్పులూరి లక్ష్మి, భజంత్రి శ్రీనివాసరావు, ఆటోనగర్ అధ్యక్షులు అరుణ తార నాగేశ్వరరావు, బళ్ల కనక దుర్గారావు,తంగెళ్ల మూడి శాఖ కార్యదర్శి ▶మిగతా 4లో..

స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలి

కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర - కలిదిండి: స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం ను సాధించాలంటే పరిశుభ్రత బాధ్యత మనందరిపై ఉందని, స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి తెలిపారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా కార్యక్రమంలో మొక్కలను నాటారు. విద్యార్థులకు చేతులు శుభ్రత కార్యక్రమాన్ని స్వయంగా కలెక్టరు పరిశీలించారు. మంచినీటి ఫిల్టరు పాయింట్లను పరిశీలించి అధికారులకు దిశనిర్దేశం చేశారు. 10వ తరగతి విద్యార్థులకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర, మంచినీటి పరీక్షలపై జిల్లా కలెక్టరు పాఠాలు చెప్పి,

సమాధానాలను రాబట్టారు. పారిశుధ్య కార్మికులకు సన్మానాలు చేశారు. విద్యార్థులు చేపట్టిన ర్యాలీని కలెక్టర్ కె.వెట్రిసెల్వి, కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించి ర్యాలీలో ▶మిగతా 2లో..

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులబారిన పడకుండా ఉండేందుకు పరిశుభ్రతను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా చేపట్టాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. శనివారం ఉండి మండలం చెరుకువాడ గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా "వర్షాకాల పరిశుభ్రత" థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. తొలుత కలెక్టర్ చెత్త తొలగింపు కార్యక్రమంలో స్వయంగా పాల్గొని గ్రీన్ అంబాసిడర్స్‌కు ప్రోత్సాహం ఇచ్చారు. అనంతరం దోమల నిర్మూలనకు గ్రామంలోని డ్రెన్‌లో ఆయిల్ బాల్స్‌ను విడిచి పెట్టారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన

కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కలెక్టర్ తొలుత పాఠశాల విద్యార్థులతో కలిసి చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో స్వయంగా చేసి చూపించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వర్షాకాలం సీజన్లో వ్యాధుల బారిన పడకుండా ఎలా ▶మిగతా 2లో..

స్ఫూర్తిప్రదాత ఆంధ్ర కేసరి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం : ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితాన్ని, పోరాట పటిమను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలకు

చేరుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు జ్యోతిని వెలిగించి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు దేశం కోసం, రాష్ట్రం కోసం సర్వస్వాన్ని త్యాగం ▶మిగతా 2లో..

ఉప్పుటేరు ప్రక్షాళన

విశాలాంధ్ర-కైకలూరు: ఉప్పుటేరు ప్రక్షాళన పనులు, నీటి ప్రవాహాన్ని శనివారం గురువాయి పాలెం పంచాయతీ మధ్యానిగూడెం, చిన్న తాడినాడ, సోమేశ్వరం, ఉప్పుటేరు గ్రామాలు, ఉప్పుటేరు,తదితర ప్రాంతాల్లో ప్రక్షాళన పనులు, గుర్రపుడెక్క కిక్కిస తొలగింపు పనులను అధికారులు, ఇంజనీరింగు బృందం, నీటి సంఘాలు చైర్మన్లు, డైరెక్టర్లుతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏ ఒక్క గ్రామం వరద బారిన పడకుండా ఉప్పుటేరు ప్రక్షాళన పనులు వేగవంతం చేయాలని ఇప్పటికే

అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామం ముప్పు బారిన పడటానికి వీల్లేదని, అందుకు అవసరమైన ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తుందన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కొల్లేరులోకి పెద్ద ఎత్తున వరద చేరుతుందని అన్నారు. ఈ నీరంతా ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి వెళ్ళవలసి ఉందని, గుర్రపు డెక్క, తూడు మేటలు వేయటం వలన ఈ ప్రవాహానికి విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పుటేరు ప్రక్షాళనకు శాసనసభ ఉపసభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, ▶మిగతా 2లో..

డీఎస్సీ ఫలితాలలో రవికిరణ్‌కు 12వ ర్యాంకు

విశాలాంధ్ర - ఆగిరిపల్లి: డీఎస్సీ ఫలితాలలో ఈదర గ్రామానికి చెందిన నీలం రవి కిరణ్ స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 12వ ర్యాంకు సాధించి ఉపాధ్యాయ పోస్ట్ కు అర్హత సాధించారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎం.ఏ. సోషియాలజీ చదివి ఎంఈడీ పూర్తి చేశారు. ప్రస్తుతం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లో సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీగా పని చేస్తున్నారు. ఇతను సాధించిన విజయానికి ఎస్ టి యు ఆగిరిపల్లి మండల శాఖ అధ్యక్షులు మక్కే వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి అంకం వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు సురేష్ కుమార్, తాడి నరసింహారావు, వంపుగాని కిషోర్ అభినందనలు తెలియజేశారు.

తహసీల్దార్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-లింగపాలెం: జిల్లాలో ఉత్తమ తహసీల్దారుగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డు పొందిన లింగపాలెం మండల తహసీల్దార్ నజీముల్లాషాను రెవెన్యూ కార్యాలయపు ఉద్యోగులతో పాటు లింగపాలెం మండలంలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఈయనను ఘనంగా సత్కరించారు. లింగపాలెం రెవెన్యూ కార్యాల యంలో జరిగిన సన్మాన కార్యక్ర మంలో తహసీల్దార్ సేవలను కొనియా డారు. అధికారులు ఈయన సేవలకు ఉత్తమ తహసీల్దార్ అవార్డును ఇవ్వటం అభినందనీయమని పేర్కొన్నారు.

వీరంతా కలిసి తహసీల్దారును సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ నాగబాబు,డిప్యూటీ ఎంపీడీవో సుందరి, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్ కుమార్, గ్రామ రెవెన్యూ సంఘాల నాయ కులు గోపి, శ్రీనివాస్, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రైమరీ స్కూలులో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రలో భాగంగా మోడల్ ప్రైమరీ స్కూల్ ఆగిరిపల్లి మెయిన్ స్కూలులో ప్రధానోపాధ్యా యులు రెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తరగతి గదులను, పాఠ శాల పరిసరాలను శుభ్రం చేశారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మక్కే వేణుగోపాలరావు, దాసరి విజయ దుర్గ, భీమవరపు హర్షవర్ధని, సర్నాల అరుణ , ఎస్ఎంసి చైర్మన్ పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

దోషులను త్వరలోనే పట్టుకుంటాం

విశాలాంధ్ర - కలిదిండి: మండలంలో విగ్రహాలను ధ్వంసం చేసిన దోషులను త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే కొన్ని ప్రాథమిక ఆధారాలు సేకరించా మని, దోషులకు సంబంధించిన సమాచారం అందించిన పౌరుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారికి ప్రత్యేక బహుమతి కూడా అందిస్తామని ప్రకటించారు. రంగా విగ్ర హాల ధ్వంసం ఫిర్యాదు పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో సీఐ రవి కుమార్, ఎస్సై వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VEERA VENKAYYA VELIVELA (Old Name), S/O NAGESWARA RAO VELIVELA, resident of D.No 9-126A, Mittagudem Village, Nuzvid Mandal, Eluru District– 521201 AndhraPradesh. I have changed my name as **VEERA VENKAIAH VELIVELA (New Name), S/O NAGESWARA RAO VELIVELA,** Hereafter my name is known as **VEERA VENKAIAH VELIVELA (New Name), S/O NAGESWARA RAO VELIVELA.**

ఎరువుల గోడౌన్‌ల తనిఖీ

విశాలాంధ్ర-పోలవరం పోలవరం మండలం లోని కృష్ణారావుపేట, పట్టిసీమ, గుటాల సహకార సంఘాలను శనివారం జిల్లా సహకార శాఖ అధికారి ఎ.శ్రీనివాస్, విభాగ సహకార అధికారి కె.సత్యవతి సందర్శించి ఎరువుల గోడౌన్ లను తనిఖీ చేసి ఎరువుల అమ్మకాలను, మిగులు నిల్వలను తనిఖీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి గుటాల గ్రామ రైతులతో మాట్లాడుతూ జిల్లాలో యూరియ రైతుల అవసరాలకు సరిపడా ఉన్నట్లు తెలుపుతూ రైతులు ఏ విధమైన ఆందోళన చెందవద్దని అవసరానికి మించి యూరియ కొనుగోలు చేయవద్దని రైతులను కోరారు. యూరియ రైతుల అవసరాలకు సరిపడ దశల వారీగా సహకార సంఘాలకు మార్క్ ఫెడ్ ద్వారా అందించనున్నట్లు తెలియజేసారు. ఇప్పటికే పోలవరం మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కృష్ణారావు పేట పిఎస్ సి ఎస్ ద్వారా 218 టన్నులు, గుటాల పిఎస్ సి ఎస్ ద్వారా 92 టన్నులు, కొత్త పట్టిసీమ పిఎస్ సి ఎస్ ద్వారా 88 టన్నులు పాత పట్టిసీమ పిఎస్ సి ఎస్ ద్వారా 87 టన్నులు వెరసి మొత్తం 485 టన్నులు యూరియ రైతుల కు పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంబాబు, కృష్ణారావు పిఏసిఎస్ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, పాత పట్టిసీమ అధ్యక్షులు సునకాని రాంబాబు, కొత్త పట్టిసీమ ప్రత్యేక అధికారి ఎస్ కె.నజీర్ పాల్గొన్నారు.

ప్రక్షాళన

(1వ పేజీ తరువాయి)

భీమవరం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, 50 సంవత్సరాలలో జరగని ఉప్పుటేరు ప్రక్షాళన పనులు ఈ ప్రాంత వాసులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. వీరి వెంట ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష, పిషరీష్ డిడి బి.నరసయ్య,ఇంజనీరింగు బృందం, తహశీల్దారు యం.డి ఇబ్రహీం, ఇంచార్చి యంపిడివో ఆర్.ఫణీంద్ర, నీటి సంఘాలు చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర కేసరి

(1వ పేజీ తరువాయి)

చేసిన మహనీయుడన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన కృషి మరువలేనిది అన్నారు. ప్రకాశం పంతులు క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం వంటి వివిధ ఉద్యమాలలో పాల్గొని తన ధైర్యసాహసాలను చాటారని తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి కె.వెంకటేశ్వరరావు, వసతి గృహ వార్డెన్లు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అందరి బాధ్యత

(1వ పేజీ తరువాయి)

మనల్ని మనం కాపాడుకోవాలి అనే అంశాలను విశదీకరిస్తూ, నీటి ద్వారా వచ్చే వ్యాధులు, ఇతర కారకాలద్వారా వచ్చే వ్యాధులు వేర్వేరుగా ఉంటాయని, వాటిని నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎం.రామనాథరెడ్డి, డీఈవో ఇ.నారాయణ, పాఠశాల హెచ్ఎం సిహెచ్.అక్బర్ చక్రవర్తి, భీమవరం డివిజనల్ అభివృద్ధి అధికారి వై.దోసి రెడ్డి, ఎంపీడీవో ఎన్ వి ఎస్ ఎస్ శ్రీనివాస్, తహసీల్దార్ కె.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

భాగస్వాములు కావాలి

(1వ పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులబారిన పడకుండా ఉండేందుకు పరిశు భ్రతను పాటించాలని సూచించారు. శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. విద్యార్థులు చైతన్యంతో భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,జెడ్పీ సిఈవో యం.శ్రీహరి, వ్యవసాయశాఖ జెడి షేక్ హబీబ్ భాష, డిపివో కె.అనురాధ, పి.షరీష్ డిడి బి.నరసయ్య, తహశీల్దారు యం.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యబీమా

(1వ పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రమాద, ఆరోగ్య బీమా స్కీంను లాంఛనంగా ప్రారంభించారు. పట్టణాభివృద్ధి శాఖ-యాక్సిస్ బ్యాంక్ సంయుక్తంగా ఈ స్కీంను అమలు చేసేలా ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఇప్పటికే మున్సిపల్ కార్మికుల శాలరీ ప్యాకేజ్ ఖాతాలు ప్రారంభించారు. ఈ కొత్త ఆర్థిక సదుపాయం ద్వారా మున్సిపల్ కార్మికు లకు గణనీయమైన భరోసా లభించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని 123 అర్బన్ లోకల్ బాడీస్‌లో మొత్తం 55,686 మంది కార్మికులు సేవలందిస్తున్నారు. ఇప్పుడు ఈ స్కీం ద్వారా వీరందరికీ ఈ బీమా సదుపాయం లభించనుంది. వీరిలో 39,170 మంది పబ్లిక్ హెల్త్ విభాగంలో ఉండగా, 16,516 మంది ఇతర విభాగాల్లో పనిచేస్తున్నారు. వీరిలో శాశ్వత, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పని చేస్తున్న వారందరికీ ఈ పథకం వర్తించనుంది. ఇప్పటి వరకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మరణించిన సందర్భాల్లో కుటుంబీకులకు ఎక్స్‌గ్రేషియా రూపంలో ప్రభుత్వం సహాయం అందిస్తోంది. ప్రమాద మరణానికి రూ.5 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలు ఇచ్చే విధానం అమలులో ఉంది. ఇప్పుడు యాక్సిస్ బ్యాంక్‌తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా ఈ ప్రయోజనాలు మరింత విస్తరించాయి. శాశ్వత ఉద్యోగులకు రూ.1 కోటి వరకు ప్రమాద బీమా, పది లక్షల లైఫ్ కవర్ లభించనుంది. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇరవై లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లైఫ్ కవర్ సదుపాయం ఉంటుంది. ఈ పథకం తమకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మున్సిపల్ కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పరిశుభ్రతను కాపాడటంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-లింగపాలెం: స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాలలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సింగ గూడెం మండల పరిషత్ పాఠశా లలో జరిగిన కార్య క్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థు లకు అవగాహన కల్పించారు.

వర్షాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు వీటిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పరిశుభ్రతపై విద్యార్థులతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాలపోటీలను పెట్టారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ఉపాధ్యా యులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆంజనేయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకోడేరు పీహెచ్‌సీని సందర్శించిన డిఎంఅండ్ హెచ్ఓ

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం. గీతా బాయి ఆకస్మికంగా సందర్శించారు. పీహెచ్‌సికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం అయిన మహిళను, హాస్పటల్లో అందుతున్న సేవలు, సిబ్బంది ప్రవర్తన తీరు గురించి అడిగి తెలుసుకుని సిబ్బంది సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె సిబ్బందితో మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే రోగుల పట్ల సిబ్బంది ప్రేమ పూర్వకంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆమె వెంట వైద్యాధికారులు గులం రాజ్‌కుమార్, స్వర్ణ నిరంజని, ఇతర వైద్య సిబ్బంది ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి : భర్తకు గాయాలు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం : మండలంలోని జోన్నవారిగూడెం గ్రామం దగ్గర తల్లాడ-దేవరపల్లి జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. అప్పలరాజు గూడెం గ్రామానికి చెందిన సింహాచలం, తన భార్య కృష్ణకుమారితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా లారీ ఢీకొంది. ఈ ఘటనలో కృష్ణకుమారి అక్కడికక్కడే మృతి చెందగా, భర్త సింహాచలానికి గాయాలయ్యాయి. ఘటన స్థలాన్ని జంగారెడ్డిగూడెం పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షునికి అభినందనలు

విశాలాంధ్ర-లింగపాలెం: రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షునిగా గారపాటి సీతారామాంజనేయ చౌదరిని పార్టీ అధిష్టానం నియమించడం పట్ల లింగపాలెం మండలంలోని ఈయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ ఈయనకు సముచిత స్థానం కల్పించిందంటూ అభిమానులు కొనియాడుతున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచారు. లింగపాలెం మండల పరిసర ప్రాంతాలలో సీతారామాంజనేయ చౌదరి తపన ఫౌండేషన్ ద్వారా కులాలు,పార్టీలు, మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తుండటంతో ప్రజల్లో మంచి అభిమానం ఉంది. ఈయనకి పదవి రావటంతో వీరంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవుల్లోకి వెళ్లి ప్రజలకు సేవలు చేస్తారని ఆశిస్తున్నారు..

సీఎం సహాయ నిధి పేదలకు వరం

విశాలాంధ్ర - ఉంగుటూరు: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శనివారం ఉంగుటూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంగుటూరు నియోజక వర్గంలో పలువురు

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ధర్మరాజు అందజేశారు. 9 మంది లబ్ధిదారులకు రూ. 14,66,722 లు చెక్కుల అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యల కారణంగా సొంత ఖర్చులతో వైద్యం చేయించుకొని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయ నిధి భరోసానిస్తుందన్నారు. ఇప్పటివరకు నియోజక వర్గంలో 191 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 8 వేల 32 రూపాయలు సీఎం సహాయనిధి ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గ్రామాల్లో ప్రజలు వర్షాకాలంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడవద్దని గణపవరం ఎంపీడీవో ఆర్. బేబీ శ్రీలక్ష్మి అన్నారు. శనివారం గణపవరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద

'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వర్షాకాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ మూరా అలంకారం అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పల్లి వెంకట సత్యనారాయణ, కూటమి నాయకులు తోట శ్రీను, కుచంపూడి సురేంద్ర కుమార్ రాజు, పంచాయతీ కార్యదర్శి దార్ల శివ రామ ప్రసాద్ గ్రేడ్1 ఇతర నాయకులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర - గణపవరం: ఒక వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందినట్టు గణపవరం ఎస్ఐ ఎ. మణికుమార్ శనివారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం గణపవరం మండలం కాశిపాడు గ్రామంలో భలే వెంకటరత్నం (38) మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి సోదరుడు బలే నాగార్జున ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని మృతుడు మద్యానికి బానిసయ్యాడని పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఒంటిగంట సమయంలో కూడా అతిగా మద్యం సేవించి ఇంటికి వచ్చి పడుకున్నాడని ఉదయం భార్య చూసేసరికి చెవి, ముక్కు, నోటి నుండి రక్తం కారుతోందని సోదరుడు నాగార్జున ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భార్య గత నాలుగు సంవత్సరాలుగా గల్ఫ్‌లో ఉండి నాలుగు నెలల క్రితం తిరిగి వచ్చిందని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుఎస్ఐ తెలిపారు.

ప్రహరీ గోడల నిర్మాణానికి నిధుల మంజూరు

విశాలాంధ్ర-మండవల్లి: మండలంలో సమగ్ర జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె. పంకజ్ కుమార్ మండవల్లి మండలంలో అయ్యవారు రుద్రవరం ప్రాథమిక పాఠశాల, మండవల్లి మోడల్ ప్రైమరీ స్కూల్-1, మండవల్లి ప్రాథమిక పాఠశాల-2 సందర్శించారు. పంకజ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా పాఠశాలల ప్రహరీ గోడలు తొలగించినట్టు తెలిపారు. వాటి నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు అయ్యాయన్నారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రం స్లాబ్ కూలిన విషయం తెలుసుకుని భవనాన్ని పరిశీలించి ఆ ప్రాంతాన్ని వాడొద్దని రిపేర్లు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా మండల విద్యాశాఖ అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ ఎం. సురేష్, ఎస్.రత్నసునానందం, సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు అమలు చేసే వరకు పోరాటం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : పెండింగ్లో ఉన్న 46వేల క్లైయిమ్స్ క్లియర్ చేయాలని కోరుతూ స్థానిక హౌసింగ్ బోర్డు గొల్లగూడెం బాలదుర్గమ్మ గుడి సెంటర్లో శనివారం భవన నిర్మాణ కార్మికులు ,సీఎం నారా చంద్రబాబు నాయుడు కు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌కు ఉత్తరాలు రాశారు. రామిశెట్టి శ్రీను, గాది తాతముని, రామిశెట్టి నాగు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కోడే సాయి బాలాజీ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు గత సంవత్సర కాలంగా ఎంతో ఆశగా కూటమి ప్రభుత్వం వైపు ఎదురు చూస్తున్నారన్నారు. పెండింగ్ క్లైయిమ్స్ విడుదల చేస్తారని , భవన కార్మికుల బోర్డుకి మళ్లీ మంచి రోజులు వస్తాయని ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పెండింగ్లో ఉన్న 46వేల క్లైయిమ్స్ విడుదలకు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. సంక్షేమ బోర్డులో ఇప్పటికే సుమారు 3000 కోట్ల రూపాయలు

ఉన్నాయని , దాంట్లో 115 కోట్లు మాత్రమే ఈ పెండింగ్ క్లైయిమ్స్ విడుదలకు ఖర్చువుతాయన్నారు. 1996 చట్ట ప్రకారం భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డుకు ఉన్న హక్కులను పూర్తిగా అమలు చేసేందుకు బోర్డుకు పూర్తి స్వేచ్ఛ చైర్మన్ ,అధికారులకు అధికారాలు ఇవ్వాలన్నారు. 50 ఏళ్ల దాటిన వృద్ధ కార్మికులకు, పని చేయలేని కార్మికులకు బోర్డు ద్వారా పెన్షన్ ఇవ్వాలన్నారు. వేలాదిమంది అర్హులు, లబ్ధిదారులు బోర్డు రూల్స్ నిబంధన వల్ల నష్టపోతున్నా రన్నారు. వెంటనే అప్లికేషన్లు తీసుకునేటట్లు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడకట్ల, కొండయ్య చెరువు, హౌసింగ్ బోర్డ్, గొల్లగూడెంకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-కైకలూరు: కైకలూరు మండలం కైకలూరులో శనివారం శ్రీవాసవి ఆక్వా రైతుబజారు, ఏ టు జెడ్ ఆక్వా బజారు,ఏ టు జెడ్ ఆక్వా గోడౌన్ ను సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి ఆకస్మిక తనిఖీలు చేశారు.స్టాకు రిజిస్టర్లను,స్టాకుగోడౌన్ ను పరిశీలించి స్టాకు రిజిస్టరు ప్రకారం సరుకును పరిశీలన చేశారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎరువుల సరఫరాపై ముఖ్యంగా యూరియా సరఫరాపై ఆకస్మిక తనిఖీ చేసినట్టు తెలిపారు. రైతులకు నానో యూరియా, నానో డిఏపి గురించి అవగాహన కల్పించి వారితో వినియోగించాలని తెలిపారు. వ్యవసాయే తర అవసరాలకు యూరియా వినియో గాన్ని అరికట్టడంలో భాగంగా ఆక్వా దుకాణాలను కూడా తనిఖీ చేసినట్టు తెలిపారు. ఆక్వా సాగులో ఎరువుల వినియోగం గురించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని, యూరియాను వ్యవసాయేతర అవసరాలకు వినియోగించ కుండా అక్రమ రవాణాను నివారించుటకు అంతర జిల్లా, అంతర రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కఠినమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో యం.అమృత అంబరీష్, అగ్రికల్చర్ జెడి షేక్ హబీబ్‌బాషా, డిడి బి.నర్సయ్య, వ్యవసాయ సహాయ సంచాలకులు పార్వతి, తహశీల్దారు యం.డి.ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-చాట్రాయి : కరెంటు స్తంభం విరిగిపోయి సంవత్సరం అనే శీర్షికతో విశాలాంధ్ర పత్రికలో ప్రచురించిన కథనానికి స్పందించిన అధికారులు ఒరిగిపోయిన కరెంటు స్తంభాన్ని లేపి సమస్యను పరిష్కరించారు. గత రెండు రోజుల క్రితం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో బండ వీరంకమ్మ నివాసం వద్ద సంవత్సరం క్రితం కరెంటు స్తంభం విరిగి చెట్టు పైన పడి చివరకు చెట్టు కూడా ఎండిపోయి గాలివాన వస్తే ఇంటిపైన పడుతుందేమో అని బిక్కుబిక్కు మంటూ బతుకు తున్నామని ఓ...మహిళ భయాందో ళన వ్యక్తం చేసింది. విశాలాంధ్ర ఈ విషయాన్ని ప్రచురిం

చింది. చాట్రాయి మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొమ్ము ఆనందం జోక్యం చేసుకొని సంబంధితశాఖ అధికారులతో సంప్రదించడంతో అధికారులు శుక్రవారం ఒరిగిపోయిన కరెంటు స్తంభాన్ని పైకి లేపి సమస్యను పరిష్కరించారు.

మత్తు పదార్థాలతో భవిష్యత్తు నాశనం

విశాలాంధ్ర-ముదినేపల్లి : మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గొల్లమూడి శేఖర్ బాబు విద్యార్థులకు హితవు పలికారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో వడాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పలితాలను స్కీన్ ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట సరదాగా తీసుకునే మత్తు పదార్థాలు క్రమేపి నియంత్రణ కోల్పోయి వాటికి బానిసలవుతారన్నారు. మత్తు పదార్థాల వల్ల క్యాన్సర్, శారీరక అనారోగ్యం పరిస్థితుల బారిన పడి త్వరగా మరణిస్తారని ముదినేపల్లి హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ సుధారాణి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వి. ప్రభుదాస్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రతో పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్

విశాలాంధ్ర - అగిరిపల్లి : స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రతో పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. మండలం లోని శోభనాపురం గ్రామంలో మంత్రి స్వయంగా చీపురు పట్టుకుని ఊడవడం, డ్రైనేజీ పూడికలు తీయడం,ఆయిల్ బాల్స్ డ్రైనేజీలో వేయడం వంటి కార్యక్రమాలలో

పాల్గొని ప్రజలకు పరిశుభ్రత, ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందిని సన్మానించి, వారి సేవలను మంత్రి అభినందించారు.

జాతీయ లోక్ అదాలత్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర - నరసాపురం : సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై ప్రత్యేక దృష్టి సారించాలని నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి. గంగ రాజు అన్నారు. శనివారం కోర్ట్ హాల్ లో పోలీసు ఉన్నతాధి కారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. కక్షిదారులకు సమన్యాయం

అందించంలో పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాజీ పడదగిన కేసులను ముందుగా గుర్తించి ఇరుపార్టీలకు నోటీసులు ఇచ్చి మధ్యవర్తిత్వం నిర్వహించడం వల్ల కొన్ని కేసులను రాజీ చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్. వరలక్ష్మి, నరసా పురం పట్టణ, గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు బి. యాదగిరి, దుర్గాప్రసాద్, ఎక్సైజ్ సబ్ ఇనస్పెక్టర్ ఖాసీం, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిద్ధార్థ, సబ్ ఇన్స్పెక్టర్లు, కోర్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

లార్వి ఓరస్ చేపలను పెంచాలి

విశాలాంధ్ర -భీమవరం: ఇంటి ఆవరణలోనూ, చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటి ప్రదేశాలు, తొట్టెలు, డ్రమ్ముల్లో దోమల గుడ్లు వాటి లార్వాలను తినే లార్వి ఓరస్ చేపలను పెంచ డం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చని బలుసు మూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ ఎ.లలిత కుమారి

తెలిపారు. ఆర్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "మాన్సూన్ హైజీన్" అనే అంశంపై శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వర్షాకాలంలో తాగునీటిని శుభ్రపరుచుకుని వేడి చేసి తాగటం ద్వారా, నిలువ నీటిపై దోమలను పెరగకుండా అరికట్టడం ద్వారా చాలా వరకు జబ్బులను నియంత్రించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వికెజె ప్రసూన, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.అరవిందస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, బలుసుమూడి పీహెచ్‌సీ, వైద్య సిబ్బంది బి.ఎం.ఎఫ్ నైటింగేల్, కె.రూస్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డాక్టర్ జె కల్పనా రాణి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆసుపత్రి పరిసరాల్లో వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ వస్తువులు తొలగించారు. ఈ సందర్భంగా చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్ కోవడమ్మ, ఎల్‌టి దుర్గ, హెల్త్ అసిస్టెంట్ అమర్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగధనుడు సుధాకర్‌రెడ్డి

(1వ పేజీ తరువాయి)

ఎం.ఏ హకీమ్, కొండేటి రాంబాబు, ఉప్పులూరి రవి,బేతా శంకర్, భవాని, పూజ్య లక్ష్మీ అరుణ, బి. కృష్ణ ప్రసాద్,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కొమ్మన నాగేశ్వరరావు సంతాపం

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డితో నూజివీడు కమ్యూనిస్టు పార్టీకి ఎనలేని అనుబంధం ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలలో భాగంగా అనేక దఫాలు నూజివీడుకు సురవరం విచ్చేసారని కొమ్మన పేర్కొన్నారు. నూజివీడు ప్రాంతంలో నేలపాటి కుంట వద్ద చారిత్రాత్మక భూ పోరాట చిహ్నాన్ని సురవరం సుధాకర్ రెడ్డి ప్రారంభించారని ఆయన గుర్తు చేసుకున్నారు. సురవరం లేని లోటు కమ్యూనిస్టు పార్టీలో ఎవరు తీర్చలేనిది అన్నారు.

నూజివీడు సీపీఐ సమితి సంతాపం

నూజివీడు నియోజకవర్గ సీపీఐ సమితి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు, నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ, నూజివీడు నియోజకవర్గ సీపీఐ సమితి తరపున సురవరం మృతికి సంతాపాన్ని ప్రకటించారు. సీపీఐ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు ఈవి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. పార్టీ చాట్రాయి మండల సీనియర్ నాయకులు పెనుమత్స రామకృష్ణంరాజు, వ్యవసాయ కార్మిక సంఘంనాయకులు కొమ్ము ఆనందం తదితరులు సుధాకరరెడ్డి మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. పార్టీకి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.

సీపీఐ ఏలూరు జిల్లా సమితి సంతాపం

సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధాకరరెడ్డి కమ్యూనిస్టు రాజకీయాల్లో మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక సదస్సులు, సమావేశాల్లో పాల్గొన్నారని కొనియాడారు. ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు . సురవరం సుధాకర్‌రెడ్డి మృతి సీపీఐ, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఆయన మృతికి భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు జిల్లా సమితి సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది.

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా సమితి సంతాపం

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి తాను నమ్మిన సిద్ధాంతం కోసం, కమ్యూనిస్టు పార్టీ ఉన్నతి కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవిత చరమాంకం వరకు శ్రమించారని, ఆయన మృతి సీపీఐ ఉద్యమాలకు, బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు నివాళులు అర్పించారు. సీపీఐ జిల్లా సమితి తరపున ఒక ప్రకటనలో నివాళులు అర్పించి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితం కార్మిక, అణగారిన వర్గాల పోరాటాలకు అంకితం చేశారని కొనియాడారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, సికిలే పుష్పకుమారి, బొద్దాని నాగరాజు, నెక్కంటి క్రాంతి కుమార్, మండల నాగేశ్వరరావు, సనపల నాగేశ్వరరావు, జిల్లా సమితి సభ్యులు సురవరం మృతికి సంతాపం తెలియజేశారు.

ఏఐటీయూసీ ఏలూరు జిల్లా సమితి సంతాపం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, జిల్లా నాయకులు పి.కిషోర్ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి వామపక్ష రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అనేక కార్మిక ప్రజా ఉద్యమాల్లో స్వయంగా పాల్గొని కార్యకర్తలకు స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. ఆయన మృతికి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా సమితి సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతుందని అన్నారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా సమితి సంతాపం

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కూనపాముల విఘ్నేష్, భజంత్రీ శ్రీనివాసరావు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి వామపక్ష రాజకీయాల్లో కీలక పాత్ర పోషించా రని తెలిపారు. ప్రజా ఉద్యమాలు నిర్మించడంతోపాటు అనేకసార్లు జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. ఆయన మృతికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా సమితి సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది.

కామవరపుకోట మండల సీపీఐ సంతాపం

కన్వీనర్ టీవీఎస్ రాజు ప్రగాఢ సంతాపం తెలిపారు. సుధాకర్‌రెడ్డి అందరినీ ఆప్యాయతగా పలకరించేవారన్నారు. అనేక బహిరంగసభల్లో ప్రజా నాట్యమండలి కళాకారుల ప్రదర్శనలు తిలకించిన సందర్భంలో వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకునే వారన్నారు. ఆయన మృతికి సీపీఐ మండల కో కన్వీనర్ గుర్రేటి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు గుమ్మడి లక్ష్మీనారాయణ, మీసుగల దుర్గారావు, చలమాల శ్రీనివాసరావు, ఏఎంఎ్రప స్వామి దాసు, ప్రజా కళాకారుడు కంకిపాటి ఏసు పాదం, మహిళా సమాఖ్య నేతలు టి.రాములమ్మ, పెండ్లి నాగమణి, తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

తాడేపల్లిగూడెం పట్టణ సీపీఐ సంతాపం

భారత కమ్యూనిస్టు పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ సమితి సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ సుధాకరరెడ్డి ప్రజా ఉద్యమాల్లో అనేకసార్లు జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. ఆయన మృతి సీపీఐకి, వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు.

సీపీఐ భీమవరం పట్టణ సమితి సంతాపం

సురవరం మృతి బడుగు, బలహీన వర్గాలకు తీరనిలోటని సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు అన్నారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో జరిగిన సంతాప కార్యక్రమంలో

చెల్లబోయిన మాట్లాడారు. ప్రజల పక్షాన, కార్మిక వర్గ హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సురవరం అని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని చెల్లబోయిన సూచించారు. కార్యక్రమంలో పోతుల యాకోబు, పాలా త్రిమూర్తులు, సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం మండల సీపీఐ సంతాపం

సీపీఐ కొయ్యలగూడెం మండల సమితి సంతాపం ప్రకటించింది. పార్టీ కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో మురా కార్మికులతో కలిసి సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు

వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి లక్కు లక్ష్మణరావు, ఏఐటీయూసీ నాయకులు వెలగల నాని, మట్టా రామకృష్ణ, పులపాకుల దుర్గారావు చంద్రశేఖర్, రామారావు, అయినపర్తి మహేష్, రాంబాబు, రిషి, తదితరులు పాల్గొన్నారు.

తూర్పు విప్పర్రు గ్రామ శాఖ సంతాపం

సీపీఐ తూర్పు విప్పర్రు గ్రామ శాఖ నాయకులు నామన వెంకటేశ్వరరావు, అద్దాల సత్యనారాయణ, గిద్ద సూర్యనారాయణ, చిక్కాల బ్రహ్మాజీ, కుడిపూడి వెంకటరెడ్డి ,కాటూరి రాముడు గుడిమెట్ల కోటేశ్వరరావు కోన సాయిబాబు చిక్కాల ఉమా మహేష్, తదితరులు సంతాపం తెలిపి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నిబద్ధతగల కమ్యూనిస్టు సురవరం

తణుకు పురప్రముఖుల నివాళి

విశాలాంధ్ర-ఏలూరు : నిబద్ధత గల కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర రెడ్డి మరణం వామపక్ష ఐక్యతను కాంక్షించే వారికి, హిందూత్వ మతోన్మాదంపై పోరాడుతున్న వారికి తీరని లోటని పలువురు పురప్రముఖులు పేర్కొంటూ ఆయనకు

నివాళులు అర్పించారు. శనివారం తణుకు సురాజ్యభవన్‌లో జరిగిన సురవరం సంతాప సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ సామాజికవేత్త డివిఎస్ వర్మ మాట్లాడుతూ 1966 నుండి సురవరం సుధాకర్ రెడ్డి తనకు పరిచయమని ,ఆయన చాలా నిరాడంబరమైన నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు అని కొనియాడారు. అనేక సామాజిక , రాజకీయ ఉద్యమాలకు నాయకత్వం వహించారని అన్నారు. తొలుత సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని ఆమోదించి మౌనం పాటించారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి పివి ప్రతాప్, సామాజిక ఉద్యమకారిణి సంకు మనోరమ, సామాజిక న్యాయపోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పేరూరి మురళి కుమార్ , డాక్టర్ రమేష్, డాక్టర్ వసుంధర, డాక్టర్ రామదాసు,కౌరు వెంకటేశ్వర్లు, జివెంకటేశ్వరరావు, అజయకుమారి సుధాకర్ రెడ్డి మృతికి నివాళులర్పించారు. సభలో ఆకుల వెంకటేశ్వరరావు, అద్దాల సత్యనారాయణ, న్యాయవాదులు గొల్లపల్లి అంబేద్కర్, జి. సీతారామరాజు , బాతు వేణుగోపాల్, ప్రసాద్, ఎడ్ల రాజేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర -భీమవరం: ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు కృషి చేయాలని, పరిసరాలు పరిశుభ్రత కాపాడుకోవాలని, వర్షాకాలం పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయి అన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర'' కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా

వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఉద్యోగులతో ఆమె ప్రతిజ్ఞ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డాక్టర్ భావన, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సుదా లక్ష్మి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ క్రాంతి, డిపియంఒ డాక్టర్ ధనలక్ష్మి, గణాంక అధికారి యం.స్ ప్రసాద్, డి.పి.హెచ్.ఏన్.ఓ వెంకట రత్నం, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీ రేట్లకే ఎరువులు విక్రయించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఎమ్మార్పీ రేట్లకే ఎరువులను విక్రయించాలని జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి రైతుల వద్ద నుండి ఎరువులు కొనుగోలు విధానంపై ఆరా తీశారు. ఎరువుల విక్రయదారు

లందరూ ఎక్కడా కృత్రిమ కొరత సృష్టించకుండా ఎమ్మార్పీ రేట్లకే విక్రయించాలని హెచ్చరించారు. ఏడిఏ బుజ్జిబాబు మాట్లాడుతూ రైతులంతా రసాయన ఎరువులే కాకుండా నానో ఎరువులను కూడా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి పోసారావు, ఆర్ఐ మణి దివ్య, వీఆర్వో బట్టు వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-లింగపాలెం: ములుగులంపాడులోని విజయ దుర్గ ట్రేడర్స్‌లో విజిలెన్స్, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో తహసీల్దార్ నజీముల్లాషా,విజిలెన్స్ ఎస్ఐ రంజిత్, వ్యవసాయశాఖ

అధికారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.ఈదాడిలో 10:26,20:20 ఎరువుల లో వ్యత్యాసం ఉన్నట్లు కనుగొన్నారు.వీటికి సంబంధించి రూ.5.80 లక్షల విలువగల ఎరువులను సీజ్ చేశారు. దీనిపై కేసు నమోదు చేశారు. ఎరువులు పురుగు మందుల దుకాణాలపై ఆకస్మిక దాడులు జరుగుతాయని అధికారులు హెచ్చరించారు.

డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటిన వేణుమాధురి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : అత్యంత ప్రతిష్ఠాత్మకం గా జరిగిన మెగా డీఎస్సీ 2025 పోటీ పరీక్షలలో మూడు జిల్లాల పరిధి అయిన నెంబర్ 2 జోన్లో తాడేపల్లిగూడెంకు చెందిన వేణు మాధురి 3 జిల్లాల్లో ఉన్న ఏకైక ట్రైండ్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుకు ఎంపికై తన సత్తాను చాటింది. రాష్ట్ర విద్యాశాఖ శుక్రవారం రాత్రి డీఎస్సీ ఫలితాలను విడుదల చేసింది. మూడు జిల్లాల్లో ఉన్న ఏకైక పోస్టుకు వేలాదిమంది పరీక్ష వ్రాయగా వేణు మాధురి మాత్రమే ఎంపికై చదువుల తల్లిగా

నిరూపించుకుంది. గత ఏడు ఎనిమిది సంవత్సరాలుగా టీచర్ పోస్టులకు ఎంపిక జరగలేదు. దాంతో అభ్యర్థులంతా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి చాలా కష్టపడి పరీక్ష రాశారు. వేణు మాధురి స్కూల్ అసిస్టెంట్ పోస్టుకు కూడా జిల్లాలో 11వ ర్యాంకు సాధించింది. సెకండరి గ్రేడ్ టీచర్ పోస్టు కూడా జిల్లాలో 17వ ర్యాంకు సాధించింది. ఒకే పరీక్షకు ఉత్తీర్ణత కావడం గగనం అయ్యే ఈ పరిస్థితిలో మూడు పోస్టులకు ఎంపిక కావడం విశేషం. వేణు మాధురి తండ్రి మోహన రెడ్డి స్కూల్ అసిస్టెంట్‌గా, తల్లి శ్రీలక్ష్మి ప్రైమరీ స్పెషల్ స్కూల్ హెచ్ఎం గా పనిచేస్తున్నారు. సోదరి అనుచందన కూడా నరసాపురం మున్సిపాలిటీలో ప్రభుత్వ టీచరుగా పనిచేస్తున్నది.

టంగుటూరి ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్ బి ఎం మురళీకృష్ణ , అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎల్. చెంచి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్‌బిఎం మురళీకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రకాశం పంతులు చూపిన తెగువ, ధైర్యం నిరుపమానమన్నారు. సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటీష్ వారి తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచి ఆంధ్రకేసరిగా పేరు పొందారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రకాశం పంతులు విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి (ఎస్‌బి) బి. రామకృష్ణ , ఇన్స్పెక్టర్ (డిసిఆర్‌బి) పవన్‌కుమార్‌రెడ్డి, ఆర్‌ఐ సంజీవ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, అలాగే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం, వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 39వ డివిజన్ తుమ్మలోవ కమ్యూనిటీ హాల్లో బీసీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలల పాటు కుట్టుమిషన్ శిక్షణ పొందిన సుమారు 200 మంది మహిళలకు శనివారం వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ నగరంలోని మహిళల కోసం వివిధ ప్రాంతాల్లో ఐదు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త సెంటర్లు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రతతో ఆరోగ్యం

విశాలాంధ్ర- దేవరపల్లి: ఆరోగ్య పరిరక్షణకు పరిసరా లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దేవరపల్లి సొసైటీ చైర్పర్సన్ ఉప్పులూరి రామారావు పేర్కొన్నారు దేవరపల్లి సొసైటీ వద్ద శనివారం ఉదయం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిసరాలను సొసైటీ కార్యాలయాన్ని శుభ్రపరిచారు. ఉప్పులూరి రామారావు మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం ప్రభుత్వ కార్యాల యాలుతోపాటు గ్రామాలలో వీధులు శుభ్రపరసాలు అన్నారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో పరిసరాలు పరిశుభ్రత స్వచ్ఛందలపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో కల్లూరి శ్రీనివాస శర్మ కాట్రు భీమరాజు కొండపల్లి దొరయ్య పిన్నమణి నవీన్ నందిగం శ్రీధర్ యలమాటి అక్కిరాజు దేవరపల్లి పంచాయతీ కార్యదర్శి ఎన్ రవికిషోర్ సొసైటీ సిబ్బంది గుడ్ల వెంకటేశ్వరరావు పసుపులేటి రాధాకృష్ణ రమేష్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలు, ప్రగతి పోర్టల్‌లో నమోదు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : శనివారం సాయంత్రం స్థానిక బొమ్మూరు కలెక్టరేట్‌లో కేపీఐఎస్ లక్ష్యాలు, వాటి సాధన, అప్లోడ్ తదితర అంశాలపై ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలకు అనుగుణంగా శాఖల వారీగా నిర్దేశించిన ప్రాధాన్య పనితీరు సూచికల లక్ష్యాలు, ప్రగతిని సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా, మండల స్థాయిలలో నెలవారీ, త్రైమాసిక, అర్థ వార్షిక, వార్షిక పనితీరు సూచికల లక్ష్యాలను స్వర్ణాంధ్ర వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటివరకు లక్ష్యాలు, వాటి సాధనను నమోదు చేయని వారు తప్పనిసరిగా ఆగస్టు 25లోపు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డిఆర్‌ఓ టి . సీతారామ మూర్తి, సిపిఓ /జాయింట్ డైరెక్టర్ ఎల్. అప్పలకొండ, డ్వామా పీడీ ఎమ్. నాగ మహేశ్వర రావు, డిఎంహెచ్‌ఓ కె . వెంకటేశ్వర రావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్. మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలు అద్భుతం : కిరణ్మయి

విశాలాంధ్ర - కడియం : వృత్తి రీత్యా తాను అనేక ప్రదేశాలలో పర్యటించానని, కడియం నర్సరీలలో కనిపించే అందమైన పచ్చని వాతావరణాన్ని ఎక్కడా చూడలేదని హైకోర్టు జడ్జి కిరణ్మయి అన్నారు. శనివారం కడియపులంక శ్రీ శివాంజనేయ నర్సరీని ఆమె సందర్శించారు. సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మల్లు పోలరాజు ఆమెకు ఘనస్వాగతం పలికారు. నర్సరీలోని వివిధ రకాల మొక్కలు పెంచే విధానం, వాటి ప్రత్యేకతలను వివరించారు. తన నివాసానికి కావలసిన కొన్ని రకాల ఇండోర్, అవుడోర్ మొక్కలను జడ్జి కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడియం నర్సరీల గురించి అనేకసార్లు విన్నానని, ఇక్కడ ఆర్కిడ్స్, ఎయిర్ ప్యూరిఫైయర్ తదితర ఎలాంటి మొక్కలు కావలసినా అందుబాటులో ఉంటాయని తెలుసుకున్నానని, కొన్ని రకాల మొక్కలు కొనుగోలు చేసేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. కడియం నర్సరీలు ఆహ్లాదకరంగా ఉన్నాయని కితాబిచ్చారు. 20 నుండి 40 సంవత్సరాలు వరకు వయసున్న విదేశీ బోన్సాయ్ మొక్కలు పదుల సంఖ్యలో ఉండటం విశేషం అన్నారు. మల్లు శివ, స్థానిక నర్సరీ రైతులు వున్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర మన బాధ్యత

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ: స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్, కమిషనర్(ఎఫ్.ఎ.సి.) పి.ప్రశాంతి అన్నారు. కంబాల చెరువు పార్కు వద్ద నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర (ఎస్‌ఎఎస్‌ఎ) కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి శనివారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, స్థానికులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తొలుత డ్రోన్ సాయంతో చెరువులో దోమల మందును పిచికారీ చేశారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్సీ చేతులమీదుగా చెరువులో దోమల నివారణకు గంబూషియా చేపలను విడిచిపెట్టారు. దోమలు వృద్ధి కేంద్రాలను ఎప్పటికప్పుడు గుర్తించి.. లార్వా దశలోనే నియంత్రించడంపై దృష్టిసారించాలని ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. కాలువలు, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసి., రసాయనాలు పిచికారి చేయాలన్నారు. పరిస్థితులకు అనుగుణంగా హ్యాండ్ స్ప్రేయింగ్ యంత్రాలను పెంచుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛత కార్యక్రమాల విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమన్నారు. ప్రజలు తమ ఇళ్లలో పాడైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఇంట్లో ఉంచుకోవడం ద్వారా లేదా విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం వల్ల వాయుకాలుష్యం పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. .అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ నిషేధాన్ని నగరంలో సమర్థవంతంగా అమలు చేసి పర్యావరణాన్ని పరిరక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ఒక బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వాతావరణంలో వచ్చే మార్పులను అధిగమించేందుకు ప్రతీ పౌరుడు సామాజిక బాధ్యతగా మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మానవాళి మనుగడ పచ్చదనం పరిఢవిల్లితేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలన్నారు. అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ (ఇంజనీరింగ్) ఎం.సీహెచ్ కోటేశ్వ రరావు, సిటీ ప్లానర్ జి.కోటయ్య, మేనేజర్ ఎండి అబ్దుల్ మాలిక్, ఈఈలు మాధవి, రీటా, మదర్సా అలీ తదితరులు పాల్గొన్నారు.

సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : శనివారం జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి సా-సా కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు లక్ష్మీ నారాయణ తెలిపారు. బొమ్మూరులో 'సా సా' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఉత్సాహంగా సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు. 'స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా కార్యక్రమం నిర్వహణ ద్వారా వ్యర్థాలు లేని వాతావరణాన్ని కార్యాలయాల్లో కల్పించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది కే. శాంతకుమారి, కృష్ణ వేణి, కే. శేఖర్, జయరాజు, పద్మ, జానీ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-కొవ్వూరు: రాష్ట్ర, జిల్లా న్యాయాధికార సంస్థల ఆదేశాల మేరకు కొవ్వూరు కోర్ట్ ప్రాంగణంలోలో శనివారం చైర్మన్ 9 వ అదనపు జిల్లా జడ్జి ఎం. అనురాధ మధ్య వర్తిత్వం న్యాయవాదులతో సమేవేశం నిర్వహించారు. కొవ్వూరు కోర్ట్ ప్రాగణంలో 90రోజులు మధ్యవర్తిత్వం నిర్వహించినట్లు జులై 10నుండి సెప్టెంబర్ చివరి వరుకు మధ్యవర్తిత్వం నిర్వహిస్తునట్లు ఆమె తెలియజేసారు. శాంతి యుత జీవనానికి మధ్య వర్తిత్వం సులువైన మార్గమన్నార్ణు. కక్షిదారులమధ్య మనస్పర్థలు లేకుండా సత్వర న్యాయం కోసం మధ్యవర్తిత్వం ద్వారా సమన్యాయం జరుగుతుందన్నారు. దీర్ఘ కాలిక కేసుల పరిష్కారానికి రాజీయే రాజమార్గం అని అన్నారు. కోర్ట్‌లలో ఏళ్ళ తరబడి కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కక్షి దారులు మధ్య వర్తిత్వం ద్వారా రాజీ పడితే తమ విలువైన సమయన్ని డబ్బును ఆదా చేసుకొని ప్రశాంతమైన జీవి తన్ని గడప వచ్చునని పే ర్కొన్నారు. కేసుల రాజీకి ప్రత్యేకంగా శిక్షణ పొందిన న్యాయవాదులను నియమించినట్టు తెలిపారు. మీడియేషన్ ఓపి కేసులలో 30 జంటలకు మీడియేసన్ జరపగా ఒక ఓపి కేసులో ఒక జంట కలిశారని చెప్పారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సివిల్ జడ్జి జివియల్ సరస్వతి , మీడియేటర్లు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర

విశాలాంధ్ర - సీతానగరం:

ప్రజల స్వచ్ఛందంగా భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర స్వచంద్రా సాధ్యం అవుతుంది అని ఎంపిడిఓ ఎమ్ భారతి అన్నారు. శనివారం మండలంలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో జరగగా ఉండేశ్వరపురం గ్రామంలో ఎంపిడిఓ ఎమ్ భారతి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ నెలా మూడవ శనివారం చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచంద్రా ఈ నెల నాల్గవ శనివారం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థులకు చేతులు పరిశుభ్రత, దోమలకు హిబెట్ పిచికారీ వంటి, కాలి స్థలాల్లో వ్యర్థాలను తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భారతి మాట్లాడుతూ ఇందులో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వ చేపట్టిన ఈ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతులను చేసి వాటిని విజయవంతం చేయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకో గలమన్నారు. ప్రజల్లో ఈ-వ్యర్థాలపై (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు) అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందని అన్నారు, ఒక సారి ఉపయోగించే ప్లాస్టిక్ వాడకం ప్రజలు నిషేధించాలని అని అన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మూర్తి దగ్గర ఉండి డ్రైనేజీలలో దోమల నివారణ మందు పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రామ్ ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి ఎమ్ డి రజాక్, వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర -దేవరపల్లి: దేవరపల్లి సిఐ బి నాగేశ్వర నాయక్ శనివారం సాయంత్రం దేవరపల్లి బిహెచ్ఎస్ఆర్ అండ్ వివిఎల్ఎం డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై శక్తి టీం పోలీసులతో అవగాహన కల్పించారు. ముఖ్యంగా పి ఓ సి ఎస్ ఓ యాక్టు రోడ్డు ప్రమాదాలపై సమాజంలో ఉన్న నమ్మకాలపై అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శక్తి టీం పోలీసులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆత్మస్థైర్యం కలిగి ఉండాలని సిఐ నాగేశ్వర నాయక్ పేర్కొన్నారు

ఘనంగా ప్రకాశం జయంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు పాల్గొని ప్రకాశం పంతులు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ చిన్నరాముడు మాట్లాడుతూ, "దేశానికి స్వాతంత్య్రం తీసుకురావడంలో ప్రకాశం పంతులు గారి త్యాగం అపూర్వం, ఆయన చూపిన నిజాయితీ, ధైర్యం, ప్రజాసేవ మార్గం నేటి తరానికి మార్గదర్శకం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, జిల్లా సర్వే అధికారి బి. లక్ష్మీ నారాయణ, ఏవో అలీ, డీఎస్వో వి. పార్వతి, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంను కలిసిన నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ను హెలిపాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణ దానంతో సమానం

విశాలాంధ్ర- తాళ్ళపూడి :రక్తదానం ప్రాణ దానం తో సమానమని, అన్ని ప్రాంతాల్లోనూ బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ సంస్థ ఆధ్వర్యం లో రక్త దాన శిబిరాలు నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. ప్రకాష్ మణి దాదిజి 18వ జయంతి సందర్భంగా తాళ్లపూడిలోని సాయి స్ఫూర్తి ఆస్పత్రి యాజమాన్యం సహకారంతో బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ శిబిరాన్ని తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ ప్రారంభించారు. రాజమండ్రి జక్కంపూడి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమం లో సాయిస్ఫూర్తి ఆస్పిటల్ ప్రతినిధులు లింగంపల్లి సుధీర్, సి.ఈ.ఓ గూడా విజయరాజు, బ్రహ్మకుమారీలు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కైవల్యరెడ్డికి మంత్రి దుర్గేష్ అభినందన

విశాలాంధ్ర - నిడదవోలు : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన విద్యార్థిని కుంచాల కైవల్యా రెడ్డి నాసా ప్రతిష్ఠాత్మకమైన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం(ఐఏఎస్పీ)కి ఎంపిక కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఘనత సాధించిన సందర్భంగా కుంచాల కైవల్యరెడ్డి తల్లిదండ్రులు వచ్చి శనివారం మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. కైవల్య సాధించిన విజయాలను, వచ్చిన అవార్డులను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. తాను సాధించిన రికార్డులను కైవల్య మంత్రి దుర్గేష్కు వివరించగా చిన్న వయస్సులోనే ప్రతిభ చాటుకొని పదుల సంఖ్యలో రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరపున చిన్నప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న చిన్నారిని అభినందిస్తూనే వ్యోమగామి కావాలన్న చిన్నారి కల నెరవేరాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. అంతరిక్ష రంగంలో ఆసక్తితో రెండు గ్రహశకలాలను కనుగొనడం , ఇస్రో వారు నిర్వహించిన పలు పోటీలలో బహుమతులు అందుకోవడం, బహుముఖ ప్రజ్ఞతో మూడు ప్రపంచ రికార్డులతోబాటు అనేక అవార్డులు సొంతం చేసుకున్న కైవల్యను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ పోగ్రామ్కు ఎంపికైన 15 - 25 ఏళ్ల మధ్య వయసున్న 60 మంది విద్యార్థుల్లో కైవల్య ఒకరని, గతంలోనే 118 మూలకాలున్న ఆవర్తన పట్టిక(పీరియాడికల్ టేబుల్)ను బ్లాక్స్లో 38 సెకన్లలో అమర్చి ఇంటర్నేషనల్ వండర్ ఆఫ్ బుక్ రికార్డ్స్ సాధించిన కైవల్యను ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు. సమిస్రగుడెం సొసైటీ అధ్యక్షులు ఉప్పులూరు రామ్మోహన్, ఇమ్ము పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవరపల్లి మండలం రామన్నపాలెం సర్పంచ్ కూచిపూడి బుల్ల రావు (71) అక్కడికక్కడే మృతి చెందారు. తాడేపల్లిగూడెం నుండి దుద్దుకూరు వైపు వెళుతున్న లారీ మోటార్ సైకిల్పై వెళుతున్న బుల్లరావును ఢీకొనటంతో తల నుజ్జు అయింది. దీంతో బుల్ల రావు అక్కడికక్కడే మృతి చెందారు. దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. దేవరపల్లి పెట్రోల్ బంకు ఎదురుగా ఈ ప్రమాదం జరిగింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుల్లారావు స్వగ్రామమైన రామన్నపాలెంలో విషాదఛాయలు నెలకొన్నాయి. రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ బుల్లారావు మృతిని రామన్నపాలెం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నా పుల్లారావు గత ఎన్నికల్లో రామన్నపాలెం సర్పంచ్గా విజయం సాధించారు బుల్లారావుకు భార్య ఇద్దరు కుమారులు కుమార్తె వున్నారు.

కలుపు నివారణపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత సార్వ వరి సాగులో రైతులు కొద్దిపాటి మెలుకువలు పాటిస్తూ తమ పొలాల్లో కలుపు నివారించాలని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ చల్లా వెంకట నరసింహరావు, డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దివాన్ చెరువు ఏరువాక కేంద్రం పరిధిలోని నరేంద్ర పురం, వెలుగుబంద, దోసకాయలపల్లి, కోటి కేశవరం గ్రామాలలోని రైతుల సాగు చేస్తున్న వ్యవసాయ భూములను(కమతం)శనివారం పరిశీలించారు. దీనిలో భాగంగా ఎరువుల, కలుపు యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎరువులు, కలుపు మందులు వేసుకొనే పనులలో రైతులు నిమగ్నమయ్యారని, ఈ తరుణంలో చేపట్టవలసిన ఎరువులు, కలుపు యాజమాన్యం గురించి వివరించారు. ప్రధాన మడిలో 36 కిలోల నత్రజని (యూరియా 78 కిలోలు) మూడు సార్లు సమాన భాగాలుగా ఆఖరి దమ్ములో, దుబ్బు చేసే దశలో అంకురము దశలో వేసుకోవాలన్నారు.ప్రస్తుతం నాట్లు పూర్తయి 20-25 రోజులు అవుతున్నందున, తుంగ నివారణకు ఎకరాకు, బిస్ పైరిబాక్ సోడియం 100 - 120 మి లీ లేదా ఊద నివారణకు, సెహాలో పాప్ బ్యూటైల్ ఎకరాకు 400 మి లీ చొప్పున పిచికారీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు ముంద్రు వీరభద్రరావు, విస్సా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - కాకినాడ : నేడు మహిళలు అన్ని రంగాల్లోను రాణించవచ్చునని చైతన్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ కలిదిండి బదరీలక్ష్మీ అన్నారు. స్థానిక గాంధీనగర్ క్షత్రియ పరిషత్ కమ్యూనిటీ హాల్లో శనివారం క్షత్రియ పరిషత్ మహిళా విభాగం 6వ వార్షికోత్సవ విజయోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహిళా ఆరోగ్యంగా ఉండే ఆ కుటుంబం, సమాజం కూడా ఎంతో ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు ఇంటి పనులే కాకుండా వివిధ రంగాల్లోను ప్రస్తుతం రాణిస్తున్నారన్నారు. వీఎస్లక్ష్మీ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ సంధ్య మాట్లాడుతూ క్షత్రియ మహిళా విభాగం ఏర్పాటు చేసిన అనంతరం తొలి అధ్యక్షురాలుగా తాను పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. క్షత్రియ మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని మనకు అవసరమైనప్పుడు ఆయా రంగాలకు చెందిన వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. క్షత్రియ మహిళా విభాగం అధ్యక్షురాలు పెన్మత్స పార్వతి మాట్లాడుతూ తమ సభ్యులు అందిస్తున్న సహాయ సహకారాలు, సీనియర్ సభ్యులు సలహాలు, సూచనలతో పరిషత్ను అని విధాలా ముందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారు. క్షత్రియ మహిళా విభాగం కార్యదర్శి ఇందుకూరి దేవి వర్మ మాట్లాడుతూ మహిళా విభాగాన్ని మరెంత విస్తరించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్షత్రియ మహిళల వ్యాపార ఉత్పత్తులను ప్రదర్శించారు. వినాయక చవితి సందర్భంగా సభ్యులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాట్ల పార్వతి, వాత్సవాయి లక్ష్మీదేవి, శేషకుమారి పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

విశాలాంధ్ర-దేవరపల్లి: పేద బడుగు బలహీన వర్గ ప్రజలకు సీఎంఆర్ఎఫ్ గొప్ప వరం లాంటిదని దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌరీపట్నం సొసైటీ చైర్ పర్సన్ ఆండ్రు అనిల్ పేర్కొన్నారు దేవరపల్లి మండలం దుద్దుకూరులో శనివారం నాడు దుద్దుకూరు గ్రామానికి చెందిన అయినపర్తి అరవింద్ కుమార్కు రూ.43 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆండ్రు అనిల్ మాట్లాడుతూ గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు నియోజకవర్గంలో పేద వర్గాల ప్రజలకు వైద్యం ఖర్చులకోసం సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించడంలో రాష్ట్రంలోనే అత్యధికంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చెక్కును అయినపర్తి అరవింద్ కుమార్ కు అందజేశారు. దుద్దుకూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొయ్యమూడి తాతారావు దేశం నేతలు ముళ్ళపూడి సత్యనారాయణ కడియం సూర్యనారాయణ ముళ్ళపూడి పుల్లారావు కంటిపూడి అశోక్ స్థానిక ప్రముఖులు కాకర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర - రాజానగరం : మండలంలోని చక్రద్వార బంధం గ్రామంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ (జీజీయూ)ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర నిర్వహించారు. దీనిలో భాగంగా చక్రద్వారబంధం పంచాయతీ సిబ్బందితో కలిసి స్వచ్ఛంద్ర కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా వర్షాకాలం లో పాటించవలసిన శుభ్రత నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన చర్యలు అపరిశుభ్రత పరిసరాల వలన కలిగే అనారోగ్యాలు గురించి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రజల్లో అవగాహన కలిగించారు. అనంతరం ఈవోపీఆర్డీ వై.వి.వి.ఎస్.ఎస్.లక్ష్మి, పంచా యతీ కార్యదర్శి ఎం.సత్య వాణి మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరువేరుగా వేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిజియు ఎన్ఎస్ఎస్ అధికారి బి.శ్రీనివాస్, విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ కార్యాలయంలో..

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రాజమహేంద్రవరం, డివిజన్ పంచాయతీ రాజ్ కార్యాలయంలో శనివారం "స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం నిర్వహించబడింది. సూపరింటెండెంట్ ఇంజనీర్ బాలకృష్ణ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ సిబ్బంది అందరూ కలిసి, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వామ్యం అయ్యారు. అనంతరం స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది.

జాతీయ అంతరిక్ష దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం. ఆదిత్య యూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం నందు ఇన్స్టిట్యూట్ అఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ఐఈటీఈ) స్టూడెంట్ ఫోరమ్ ఆధ్వర్యం లో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీ, పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహిం చబడ్డాయి. 'ఆర్యభట్ట నుండి గగనయాన్ వరకు ప్రాచీన జ్ఞానం నుండి అనంత అవకాశాల వరకు' అనే అంశం పై విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శించారు. మొత్తం 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు సర్టిఫికెట్, జ్ఞాపిక బహూకరించారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థు లందరూ అదనంగా, సెంట్రల్ లైబ్రరీలో NDLI క్లబ్ ద్వారా మరొక ప్రత్యేక సర్టిఫికేట్ పొందారు. ఆదిత్య యూనివర్సిటీ డైరెక్టర్ డా ఎం శ్రీనివాస రెడ్డి అంతరిక్ష దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ భారతీయ ప్రాచీన గణిత శాస్త్రవేత్త ఆర్యభట్ట నుండి ఆధునిక అంతరిక్ష మిషన్ గగనయాన్ వరకు ఉన్న ప్రయాణం, మన దేశం అంతరిక్ష రంగంలో సాధించిన అద్భుత విజయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. డీన్ ఐక్యూఏసి డా జి రామకృష్ణ, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా దన్నిన కిషోర్, కార్యక్రమ కోఆర్డినేటర్లు డా పోతురాజు, ఎస్ జగదీశ్, అధ్యాపక సిబ్బంది బహుమతి ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

విశాలాంధ్ర - కాకినాడ : అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారునికి వైద్య సహాయం కోసం మంజూరైన పీఎం రిలీఫ్ ఫండ్ సహాయాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ శనివారం లబ్ధిదారునికి అందజేశారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం, గండేపల్లి గ్రామానికి చెందిన కటకం వెంకటరమణ హెర్నియా, హిమోఫిలియా వ్యాధులతో బాధపడుతూ చికిత్స కోసం వెల్లూరులో సిఎంసి ఆసుపత్రిలో చేరగా వైద్యానికి రూ.6 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలుపగా, నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటరమణ అంత ఖర్చు భరించే స్తోమత లేకపోవడంతో సహాయం కోసం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను సంప్రదించగా, వెంటనే స్పందించిన ఆయన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని పీఎం రిలీఫ్ ఫండ్‌కు లేఖ రాయగా రూ.6 లక్షలు మంజూరయ్యాయి. శనివారం కాకినాడ క్యాంప్ కార్యాలయంలో సహాయనిధి పత్రాన్ని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ కుటుంబ సభ్యులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

స్వామిత్వ సర్వే పరిశీలన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో అంకంపాలెం గ్రామంలోనీ జరుగు తున్న స్వామిత్వ సర్వే పనులను అధికారులు శు క్రవారం పరిశీలించారు. డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి టిఆర్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్, డిప్యూటీ ఎంపిడిఓ డి చిన్న అబ్బులు పరిశీలించి, త్వరగా పూర్తి పంచాయితీ సిబ్బంది సూచనలు చేశారు.

పరిశ్రమల కేంద్రంగా పెద్దాపురం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెద్దాపురం : ఆంజనేయ స్వామి విగ్రహం సెంటర్ సమీపంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తూ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, పి-4 కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులకు జిల్లా యంత్రాంగం తరపున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 7 నెలలుగా కాకినాడ జిల్లాలో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ప్రజా భాగస్వామ్యంతో అన్ని మండలాల్లో, గ్రామాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నామని ముఖ్య మంత్రికి తెలిపారు. జిల్లాలో పెద్దాపురం ప్రాంతాన్ని పరిశ్రమలకు కేంద్రంగా ఉందని, ప్రభుత్వ లక్ష్యాల కనుగుణంగా ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దాపురం వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలో స్వచ్ఛభారత్ కార్యక్రమానికి చంద్రబాబు నాయుడునే కన్వీనర్‌గా పెట్టి రూపకల్పన చేయిం చారని, నేడు దేశం అంతటా అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం అమలవుతోందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో వినూత్నంగా ప్రవేశ పెట్టిన పి4 కార్యక్రమం పేద ప్రజల జీవితాలలో వికాసం తేనుందన్నారు. పెద్దాపురం నియోజక వర్గంలో 2500 బంగారు కుటుంబాలను గుర్తించామని, మార్గదర్శుల సహకారంతో వారిని ఆదుకుంటున్నామని తెలిపారు. ముఖ్య మంత్రి అందించిన సహకారం, ప్రోత్సాహాలతో పెద్దాపురం నియోజక వర్గంలో దాదాపు రూ.1000 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు నిర్వహించగలిగామని, అందుకే నియోజక వర్గ ప్రజలు తనను మూడు సార్లు వరుసగా ఎన్నుకుని ఆదరించారన్నారు. అలాగే గత సంవత్సరం రెండు నెలల కాలంలో మరో 100 కోట్ల నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్దాపురం నియోజక వర్గానికి సంబంధించి 4 ప్రధాన సమస్యలను ఆయన ముఖ్యమంత్రి వివరించి పరిష్కరించాలని కోరారు. పెద్దాపురం, సామర్లకోట పట్టణాల త్రాగునీటి అవసరాల కోసం గోదావరి, ఏలేరు నీటిని నేరుగా సరఫరా చేయాలని కోరారు. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని, ఆనూరు, కొండపల్లి గ్రామాలకు మంచినీటి కాలువ తవ్వించాలని, సామర్లకోటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. తానేది అడిగినా లేదనకుండా ఇస్తున్నారని, పెద్దాపురం, సామర్ల కోట పట్టణాల అభివృద్ధికి మున్సిపల్ శాఖ మంత్రి 5 కోట్లు మంజూరు చేసారని సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గడచిన 8 నెలలుగా ప్రజాభాగస్వామ్యంతో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. ఇప్పటికే విశాఖపట్నం, గుంటూరులలో ఇటువంటి ప్లాంటు ఏర్పాటైయ్యాయని, కాకినాడ జిల్లాలోని పట్టణాలు, 250 గ్రామ పంచాయితీల నుండి సేకరించిన చెత్త నుండి 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఇటువంటి ప్లాంటును పెద్దాపురంలో ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రావులపాలెం : పరిశుభ్రమైన పరిసరాలు అభివృద్ధికి చిహ్నాలుగా నిలుస్తాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రావులపాలెంలో శనివారం స్వచ్ఛ-ఆంధ్ర-స్వచ్ఛదివస్ ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే అపరిశు భ్రంగా ఉన్న డ్రైనేజీని శుభ్రం చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ వారు ప్రతి రోజు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి చేస్తున్న కృషిని అభినందించారు. వారి వల్లనే పల్లెలు, పట్టణాలు స్వచ్ఛంగా ఉంటున్నాయని కొనియాడారు. పారిశు ధ్య కార్మికులకు సత్కారం నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. పరిసరాల్లో చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు చేరకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కెవి సత్యనారా యణ రెడ్డి, గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి, కొప్పిశెట్టి ప్రసాద్, కొవ్వూరి కృష్ణారెడ్డి, కొవ్వూరి అచ్చిరెడ్డి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే మెగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు కళాశాల అకాడెమిక్ డైరెక్టర్ డా బిఇ వివిఎల్ ఎన్ నాయుడు తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా డా శిరంగు దొరబాబు, డా అడ్డాల సత్యనారా యణ విచ్చేసి, మా విద్యార్థులకు రక్తదానం పైన అవగాహన కల్పించారని అన్నారు. అలాగే కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వైద్యులు డా అనిల్ అద్భుతమైన సహకారం అందించారని అన్నారు. శనివారం మొత్తం 65 విద్యార్థులు రక్తదానం చేసారని, ఇందులో 23 మంది విద్యార్థినులు మొదటి సారి రక్తదానం చేయడం అభినందనీ యమన్నారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ "ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం చేయడం వల్ల రక్త కణాలు పొందిన వ్యక్తికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా దాత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, మానవ రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, రక్తం శరీరమంతటికీ ఆక్సిజన్ మరియు పోషకాలను తీసుకువెళుతుందని, రక్తం ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది మరియు గాయాలను నయం చేయడానికి సహాయపడుతుందనిన్నారు.శిరంగు దొరబాబు మాట్లాడు తూ రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడటంతో పాటు, దాతలకు కూడా అనేక ఆరోగ్య ప్రయోజ నాలు ఉంటాయని, రక్తదానం చేయడంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, రక్తపోటు తగ్గుతుందని, అదనపు కేలరీలు బర్న్ అవుతాయని, కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఒత్తిడి తగ్గి మానసిక శ్రేయస్సు పెరుగుతుందని తెలిపారు. ఆదిత్య విద్యా సంస్థల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ తేజేశ్వరరావు, కళ్యాణ్, కాకినాడ ఐడిఎ సభ్యులు, ఆదిత్య కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలోని ర్యాలి గ్రామంలో "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడమంచిలి లక్ష్మి, డివిజనల్ డవలప్ మెంట్ అధికారి, టిఆర్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్, జెడ్‌పిటిసి సభ్యులు బోణం సాయిబాబా, డిప్యూటి ఎంపిడిఓ డి చిన్న అబ్బులు, పంచాయితీ కార్యదర్శి జె సాయిరాం రెడ్డి పాల్గొనారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి జెడ్‌పిటిసి సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన పెంచి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డవలప్ మెంట్ అధికారి, టిఆర్ రాజేశ్వరరావు ఎంపిడిఓ బికెఎస్ఎస్ వెంకట రామన్, గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థి/విద్యార్థినులు, అంగన్ వాడీ సిబ్బంది మరియు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ అధికారిణికి సత్కారం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తపల్లి మండల ప్రాథమిక వైద్య కేంద్రానికి చెందిన వైద్యురాలు డాక్టర్ సిహెచ్ సుస్మకి ఉత్తమ అధికారిణిగా అవార్డు అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని కొత్తపల్లి మండల వైసీపీ నాయకులు శనివారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి మండలం వైసీపీ అధ్యక్షులు అనాల సుదర్శన్ మాట్లాడుతూ పిహెచ్‌సికి వచ్చిన స్వల్ప వ్యవధిలోనే డాక్టర్ సుస్మ పిహెచ్‌సికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ అందరి అభిమానాన్ని చురగొన్నారని, రాష్ట్ర వైఎస్ఆర్‌పి నాయకులు రావు చిన్నారావు మాట్లాడుతూ వృత్తి పట్ల ఆమెకు ఉన్న అంకితభావమే ఆమెను జిల్లా స్థాయిలో మంచిపేరు తీసుకురావడానికి దోహదం చేసిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కారే శ్రీనివాసరావు మాట్లాడుతూ ముగ్గురుకి మండల అధికారులకి ప్రభుత్వ గౌరవ పురస్కారాలు అందించడం గర్వంగా ఉందని తెలి పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కర్రీ చిన్నారావు, పాలని దొరబాబు, గోపి, హరిబాబు, కుక్కల వెంకటరమణ, పందిరి బాపిరాజు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, కారే కిరణ్, వడిగె కనకేశ్వరరావు, బోడపాటి రాజేష్, అనాల గోవిందరావు అభినందించారు.

అందరికీ ఆదర్శంగా అధికారులు

విశాలాంధ్ర - పెదపూడి : స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కె నరేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణ రెడ్డి సిబ్బంది తో కలిసి ముందుగా తమ కార్యాలయంలో శుభ్రం చేసుకున్నారు. శనివారం తమ కార్యాలయంలోని కుర్చీలు, టేబుల్స్, ఇతర సామాగ్రి క్లీన్ చేయడం జరిగింది. అనంతరం మండలంలోని కార్యదర్శులు అందరితో కలిసి నీళ్లు నిలిచిపోయిన చోట ఆయిల్ బాల్స్ విసరడం, డ్రైనేజీల్లో నీరు ఆగిపోయిన చోట క్లీన్ చేయించడం, బ్లీచింగ్, ముగ్గు చల్లుటు, వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయిం చడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - రావులపాలెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ' నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛతపై అవగాహన పెంచి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పాలని పరిశుభ్రతతోనే ఆరోగ్యం వస్తుందని, ప్రతి వ్యక్తి బాధ్యతగా తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ వస్తువులను ఉపయోగించాలని అదేవిధంగా, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే హానికారక ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్‌వి సూర్యనారాయణ రెడ్డి, జి వెంకటరమణ, టీ గంగాపతి, టి రాకేష్, ఎం నాగరాజు, పి సూకరాజు, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థి/విద్యార్థినులు, పాల్గొన్నారు.

సురవరం మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర - అమలాపురం : 'కమ్యూనిస్టు ఉద్యమంలో విప్లవ నాయకత్వాన్ని ప్రదర్శించిన తెలుగు నాట విద్యార్థి, యువజన ఉద్యమం నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మూడు సార్లు విశిష్ట సేవలందించిన సురవరం సుధాకరరెడ్డి మృతి దేశంలో వర్గ పోరాటాలకు కార్మిక, కర్షక, విద్యార్థి-యువజన ఉద్యమాలకు తీవ్ర లోటు కలిగించిందని. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ కె సత్తి బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు మూడు దశాబ్దాల పాటు పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, తెలంగాణా ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన సురవరం తన జీవితమంతా సమానత్వ సమాజం కోసం అంకి తం చేశారు. ఆయన పోరాటాలు, ఆలోచనలు, సాధనలు నేటి తరాలకు స్ఫూర్తి దాయకం. సీపీఐ వామపక్ష ఉద్యమాలు, కార్మిక-రైతాంగ పోరా టాల పటిష్టతకు సుధాకర్‌రెడ్డి చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేనిది. ఆయన చూపిన మార్గదర్శకత్వం వలనే దేశవ్యాప్తంగా వామపక్ష శక్తులు పునరేకీకరణ వైపు, ఐక్య పోరాటాలకు బలమైన పునాది వేశాయి. ఈ క్లిష్ట సమయంలో ఏఐటీయూసీ తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆయన కుటుంబ సభ్యులకు, పార్టీ కార్యకర్తలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుంది. ఆయన ఆశయాలను సాకారం చేయడం, కార్మిక-రైతు సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగించడం మనందరి భాద్యత. సురవరం సుధాకరరెడ్డి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకు వెళ్లడమే ఆయన కలల సమాజం సాధన మన ప్రణాళిక. అని సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏఐటియుస అధ్యక్షులు కె సత్తిబాబు కొనియాడారు.

యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రైతులు అవసరానికి మించి యూరియాను వినియోగించకుండా, క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా యూరియా వినియోగం, లభ్యత, సరఫరా స్థితి పై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 21 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వినియోగించగా, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటికే 26,464 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందంటూ ఇండెంట్ సమర్పించారని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సూచనల ప్రకారం, ఈ సీజన్‌లో కేవలం 1,500 ఎకరాల్లో మాత్రమే వరి సాగు పెరిగిన నేపథ్యంలో, సుమారు 5,000 మెట్రిక్ టన్నుల అదనపు యూరియా అవసరం ఎందుకు అంటూ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. అవసరానికి మించి యూరియా వాడకం భూసారాన్ని దెబ్బతీస్తుందని కలెక్టర్ హెచ్చరించారు. యూరియాను ఇతర ఎరువులు లేదా పురుగు మందులు కొనుగోలుకు బలవంతం చేసి అమ్మే దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, ఇతర శాఖల అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సహకార సొసైటీల నుంచి వచ్చే యూరియా ఇండెంట్లను క్షేత్రస్థాయి నిజమైన అవసరాలతో సరిపోల్చి ధృవీకరణ చెయ్యాలని సూచించారు. ఎవరైనా అధికంగా నిల్వ చేసిన పక్షంలో, పోలీసు మరియు రెవెన్యూ అధికారులతో కలిసి సంబంధిత యూరియాను సీజ్ చేసి, అవసరమైన రైతులకు తిరిగి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, ఏపీ ఎంఐపీ పిడి ఏ దుర్గేష్, జిల్లా మత్స్య అధికారి టి. నిర్మలా కుమారి, ఉద్యానవన శాఖ అధికారి ఎన్ . మల్లికార్జునరావు, మండల వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు మహాసభలకు తరలిన ఏఐవైఎఫ్, సీపీఐ శ్రేణులు

విశాలాంధ్ర - కాకినాడ : బస్సును ప్రారంభించిన సీపీఐ సీనియర్ నాయకులు కోమర్తి శ్రీనివాస్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబీ కాకినాడ జిల్లా కాకినాడ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరుగుతున్న యువత పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా రైళ్లలో బస్సులలో బయలుదేరారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బయలుదేరు తున్న బస్సును సీపీఐ సీనియర్ నాయకులు కోమర్తి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై బాబీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో వందేళ్లు ప్రజలు సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిం దన్నారు. రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాలు ప్రజల పట్ల ప్రవర్తిస్తున్న తీరు ఎండగట్టాలంటే ఎర్రజెండాతోనే సాధ్యమని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పోరాటా లతో మార్పు వస్తుందని అన్నారు. ఒంగోలులో జరిగే 28 రాష్ట్ర మహాసభలు ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని బస్సుని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఎం వీరబాబు, గోనెల నాగభూషణం, ఈ మధుబాబు, బోండా మైఖేల్, అనిల్, బొందు లోవ, దుర్గ, నాని తదితరులు నాయకత్వం వహించారు.

స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర

విశాలాంధ్ర - కరప : కరప మండలంలో వివిధ గ్రామాలలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. కరప గ్రామపంచాయతీ నుండి గ్రామ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాలలో ఉన్న నీటి కుంటలను గుర్తించి నీటిని తొలగించుట, డ్రైనేజీలలో దోమ నివారణ మందులు పిచికారి చేయించుట, పూడికతీతలు తీయించుట వంటి కార్యక్ర మాలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు తెలుపారు. కార్యదర్శి నిర్మలాదేవి, భోగి రెడ్డి గంగాధర్, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం మండల ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు రేపాక రమేష్ ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాలు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద పంపిణీ చేశారు. వినాయక చవితి పురస్కరించుకుని 1008 గణేశుని మట్టి ప్రతిమలు మట్టి వినాయకులను పూజించండి పర్యావరణ పరిరక్షణ కాపాడండి అంటూ నినాదాలు చేస్తూ విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు వెలగా వెంకట నగేష్, ఆర్యవైశ్య మహాసభ కాకినాడ జిల్లా జోన్ చైర్ పర్సన్ ఇమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, డిస్ట్రిక్ట్ కన్వీనర్ బోడా సతీష్, పిఠాపురం మండల ఆర్యవైశ్య కమిటీ అధ్యక్షులు రేపాక రమేష్, దత్తు, చెక్క శోభనాద్రి, వెంకట్, నడిపల్లి కళ్యాణ్, ఆదినారాయణ, కర్ణాటక తాతాజీ, కంచర్ల నగేష్ గుప్త, కంభంపాటి శ్రీరామ్, కొత్త దేవ జగన్మోహన్ గుప్త, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ అధ్యక్షులు దంగేటి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక వ్రత కల్ప పుస్తకాలు పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు. వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు కేదార్ సి అప్పలరాజు గుప్త, సెక్రటరీ సిహెచ్ సురేష్, ప్రకాష్, వాసవి క్లబ్ యువసేన అధ్యక్షులు మద్దాల రమేష్ పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలకు తరలిన నేతలు

విశాలాంధ్ర ఏలూరు: భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో పార్టీ సభ్యులు సానుభూతిపరులు ప్రజా సంఘాల కార్మిక సంఘాల బాధ్యులు ఒంగోలులో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలకు తరలి వెళ్లారు. ఏలూరు ఏరియా సమితి కార్యాలయం స్ఫూర్తి భవన్ నుంచి ఎర్రజెండాలు చేతపట్టి, వర్ధిల్లాలి భారత కమ్యూనిస్టు పార్టీ జయప్రదం చేయండి సిపిఐ రాష్ట్ర మహాసభలు అంటూ నినాదాలు చేస్తూ రాయల్టీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందో సంవత్సరంలో అడుగు పెట్టడం పేద ప్రజలందరికీ సంతోషాన్ని ఇచ్చే అంశం అని తెలిపారు. ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిన తర్వాత దేశ స్వాతంత్ర ఉద్యమంలో గొప్ప పాత్ర పోషించిందని అనంతరం దేశ స్వాతంత్ర ఫలాలు ప్రజలందరికీ దక్కించడం కోసం పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించి అనేక చట్టాలు చేయించడంలో గొప్ప పాత్ర కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిందని కొనియాడారు. అంతటి ఘన చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ సంస్థాగతంగా నిర్వహించుకునే మహాసభలో ప్రతి మూడేళ్లకి ఒకసారి జరుగుతాయని అందులో భాగంగా ఒంగోలు నగరంలో 28వ రాష్ట్ర మహాసభలో నిర్వహించుకుంటున్నా మన్నారు. ఆ మహాసభల జయప్రదం కోసం ఏలూరు నగరం నుండి ఈరోజు ఒంగోలుకు తరలి వెళ్తున్న పార్టీ సభ్యులకు, కార్మిక సంఘాల, ప్రజాసంఘాల సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒంగోలు నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఆ మహాసభలు జయప్రదం కోసం ఏలూరు నగరంలో ఆర్థిక,హార్దిక సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ రాష్ట్ర మహాసభల జయప్రదానికి ఏలూరు ఏరియా సమితి నుండి హాజరవుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, కార్యవర్గ సభ్యులు గొర్లి స్వాతి, మావూరి విజయ, శాయన అభిలాష్ కుమార్, కొండేటి రాంబాబు, కొండేటి బేబీ, కౌన్సిల్ సభ్యులు బజంత్రీ శ్రీనివాసరావు,బి.కృష్ణ ప్రసాద్,ఎం. ఏ.హకీం పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank
इलाहाबाद ALLAHABAD
Banking That Twice as Good
రాజమండ్రి బ్రాంచ్
డి.నెం. 36-2-2, శ్యామలాంబరోడ్, ఇన్నిస్‌పేట, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533101
ఫోన్ : 0883-2427100, ఇ-మెయిల్ : rajamundry@indianbank.co.in
ఉపసంహరణ నోటీసు
తేది.26-07-2025న విశాలాంధ్ర దినపత్రిక రాజమండ్రి ఎడిషన్‌లో ప్రచురితమైన ఋణగ్రహీత కొత్తపల్లి వెంకట రమేష్‌కు సంబంధించిన ముందస్తు అమ్మకం ప్రకటనను ఉపసంహరించుకోవడమైనదని యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది.
తేది. 23-08-2025, ప్రదేశం : రాజమండ్రి
అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

పెద్ద ఎత్తున కళాకారులు, జనసేవాదళ్

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర మహాసభల సందర్భంగా ఒంగోలు నగరంలో జరిగిన భారీ ప్రదర్శన బహిరంగ సభలలో ఏలూరు జిల్లా నుండి పెద్ద ఎత్తున కళాకారులు, యువ కమ్యూనిస్టు జన సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర మహాసభల ప్రారంభం సందర్భంగా జరిగిన భారీ ప్రదర్శన బహిరంగ సవాలల్లో ఏలూరు జిల్లా నుండి కొమ్ము డాన్స్, రేలారే నృత్యం, డప్పు కళాకారులు లతోపాటు 500 మంది యువ కమ్యూనిస్టు జన సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న పశ్చిమగోదావరి జిల్లా శ్రేణులు

విశాలాంధ్ర-భీమవరం: ఒంగోలులో సీపీఐ రాష్ట్ర మహాసభల ప్రజాప్రదర్శనలో పశ్చిమ గోదావరి జిల్లా నుంచి పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు, కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్, సికిలే పుష్పకుమారి, సనపల శ్రీనివాస్, మండల నాగేశ్వరావు జిల్లా సమితి సభ్యులు గంజి రాజు, ఎం. లక్ష్మీపతి, యర్రంశెట్టి శాంతమణి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ సుందర్, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

అవసరానికి మించి యూరియా వాడరాదు

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి సొసైటీ పరిధిలోగల గ్రామాలైన దేవరపల్లి రామన్నపాలెం కొత్తగూడెం, ధూమంతుని గూడెం సుబ్బరాయపురం అచ్చయ్యపాలెం బుచ్చయ్య పాలెం గ్రామాలకు చెందిన రైతులకు యూరియా బస్తా 266 రూపాయలకి అందజేస్తామని దేవరపల్లి సొసైటీ చైర్పర్సన్ ఉప్పులూరి రామారావు పేర్కొన్నారు దేవరపల్లి సొసైటీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ దేవరపల్లి సొసైటీకి 12 టన్నుల యూరియా వచ్చిందని తెలిపారు యూరియాను ఒక్కొక్క రైతుకు రెండు బస్తాలు చొప్పున అందజేస్తామని తెలిపారు సొసైటీ పరిధిలోని గ్రామాలకు చెందిన రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు రైతులు అవసరానికి మించి యూరియా వాడరాదని పంటకు కావలసిన యూరియాను మాత్రమే తీసుకొని వెళ్లాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో యూరియాకు సబ్సిడీ అందజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ కల్లూరి శ్రీనివాస శర్మ పాల్గొన్నారు

సంజనకు సత్కారం

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి మండలం త్యాజంపూడి వ్యవసాయ అసిస్టెంట్ గా పని చేసిన సంజన పదోన్నతిపై దేవరపల్లి మండల ఎక్స్టెన్షన్ అధికారిగా బదిలీపై వెళ్లడంతో శనివారం త్యాజంపూడి గ్రామ రైతులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారం కె కమల్ రాజ్ సొసైటీ అధ్యక్షుడు కోడూరి వెంకటరత్నం పర్సన్ చిటికెన రామకృష్ణ దావాలా శ్రీనివాస్ మాజీ సర్పంచ్ పల్లి వెంకటరత్నంరెడ్డి ముప్పిడి పుల్లారెడ్డి ఉప్పులూరి వెంకట్రావు పల్లి శ్రీనివాస్ రెడ్డి ఉప్పల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

-శ్రీ ప్రకాష్ విద్యార్థులు వినూత్న ప్రయత్నం

విశాలాంధ్ర - రాజానగరం : పర్యావరణానికి హాని చేయని వినాయకుని మట్టి విగ్రహాలను పూజించాలని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ విమల, మేనేజర్ ఎస్ఎన్ మూర్తి అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండలంలోని దివాన్ చెరువు గ్రామంలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు నడుం కట్టి మట్టి గణపతి వెయ్యి విగ్రహాలు తయారీకి శ్రీకారం చుట్టారు. అనుకున్నదే తడువుగా జిగురుమట్టి పోగుచేసి ఆ గణనాధుని ప్రతిమలను భక్తిశ్రద్ధలతో తయారు చేసే పనిలో శనివారం నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని పిలుపునిచ్చారు. తమ విద్యార్థులు స్వయంగా వెయ్యి విగ్రహాలు తయారు చేస్తున్నారని వాటిని పంచే ప్రయత్నం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాలుగో సెమిస్టరులో మోడరన్ విద్యార్థులు సత్తా

విశాలాంధ్ర - కాకినాడ, రామచంద్రపురం : ఆదికవి నన్నయ యూనివర్సిటీ శనివారం ప్రకటించిన నాలుగో సెమిస్టర్ ఫలితాల్లో రామచంద్రపురం పట్టణంలోని, మోడ్రన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి రావు మాట్లాడుతూ, ప్రతి సెమిస్టర్ నందు తమ విద్యార్థులు బిఎస్సీ, బీకాం విభాగాలలో 9 పాయింట్స్ పైన జీపీఏ సాధిస్తూ, విజయ పరంపర కొనసాగిస్తున్నారన్నారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,అత్యుత్తమ బోధనా విధానం, సమర్థవంతమైన విద్యా ప్రణాళిక ద్వారా, తాము ఈ ఫలితాలు సాధిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల అధినేత జివి రావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు, అకాడమిక్ డైరెక్టర్ కె సాయిరాం చౌదరి, మోడరన్ డిగ్రీ కాలేజ్ సిబ్బంది అభినందించారు.

ఐరన్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న 20-49 ఏళ్ల వయసున్న ఉద్యోగినులకు, మహిళా సిబ్బందికి ఐరన్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. వెంకటేశ్వరరావు తెలిపారు. వారానికి ఒకసారి ఐరన్ మాత్రలు తీసు కోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల ఉద్యోగులకు, మహిళా సిబ్బందికి ఆరోగ్య సిబ్బం ది ద్వారా ఐరన్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్టు డా. కె. వెంకటేశ్వరరావు తెలిపారు.

అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

విశాలాంధ్ర - తాళ్లపూడి : వర్షాకాలంలో గ్రామాల్లో చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలు, స్వచ్ఛ కార్యక్రమాలు అమలు కొరకు తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి హఠాత్తుగా అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కి అక్కడున్న వాతావరణం కానీ, అధికారులు హాజరు కాక పోవటం వెరసి తీవ్ర ఆగ్రహాన్ని కల్గించాయి. ముందు గా ఆస్పత్రి ప్రాంగణం చూసి వైద్య సిబ్బందిని, పంచాయతీ సిబ్బంది ఎక్కడు న్నారంటూ ఎమ్మెల్యే మండిపడ్డారు. ఎంపీడీఓ కానీ తహసీల్దార్ కానీ ఆ సమయంలో హాజరు కాకపోవటం మరింత అసహనానికి గురయ్యారు. ఆస్పత్రి ప్రాంగణం అంతా మొక్కలుతో నిండిపోవటం చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు పంచాయతీని, ఇటు ఆరోగ్య శాఖను అన్ని శాఖల అధికారుల చర్యలను తప్పు పట్టారు. ఎం.ఆర్.జి.ఎస్ అధికారులు ను పిలిచి పని చేయించాలని పంచాయతి కార్యదర్శికి ఆదేశించారు. త్వరిత గతిన మొత్తం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. నిధులు సమకూరత లేకుంటే తనకు తెలియ చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆస్పత్రికి సంభందించి కొత్త భవనానికి ప్రతిపాదన తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఫోన్లో ఆదేశించారు. ఎన్డీయే కూటమి నాయకులు అద్వర్యం లో పారిశుధ్య కార్మికులకు రక్షణ దుస్తులు అందించారు. అనంతరం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆగస్టు 15 న అవార్డులు అందుకున్న డా.స్వర్ణలత, ఎస్సై టి.రామకృష్ణలను సత్కరించారు.

ఆదిత్యలో ఆల్ ఇండియా లెవెల్ బూట్ క్యాంప్

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య యూనివర్సిటీలో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 2025 ఆల్ ఇండియా లెవెల్ బూట్ క్యాంప్ 2 డేస్ ప్రోగ్రాంను ఆన్లైన్లో కేవీ మధుమూర్తి, అప్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ అండ్ పి అనిల్ కుమార్, ప్రిన్సిపాల్, అప్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అద్వితీయంగా జరిగి నట్లు యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ ప్రొ ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్గా అనంతపూర్, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ, డాక్టర్ సి చంద్ర మౌళి, బిట్స్ పిలానీ గోవా క్యాంపస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇంద్రాక్షి రాయ్ చౌదరి, సుజోయ్ చక్రవర్తి, కో ఫౌండర్ & సీఈఓ క్విన్ ఫ్యాన్స్ పీక్ట్ బ్లీడ్ మరియు క్వాంటం రీసెర్చ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్, రుషికేశ్ ఉబలే వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొ ఎంటీ శ్రీనివాస్, ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొ(అకాడెమిక్) ప్రొఫ్ ఎస్ రమశ్రీ, ప్రొ వైస్ ఛాన్సలర్ డా ఏ రమేష్, డీన్ డాక్టర్ జి సంజీవ్ రావు, డీన్ ఆర్ అండ్ సి, డాక్టర్ ఏ శరవణన్, డాక్టర్ ఆర్వియస్ లలిత, డాక్టర్ టి సుధా రాణి, హెచ్ఓడి, సిస్ఈ, డాక్టర్ జి శ్రీదేవి, హెచ్ఓడీ ఈసిఈ, డాక్టర్ కే వెంకటేష్, హెచ్ఓడీఏఐ & మాల్, డాక్టర్ ఎంపీ రాజేష్, హెచ్ఓడి, ఐటి, కో ఆర్డినేటర్ డీ చిరంజీవి మరియు హాక్ థాన్కు రిజిస్టర్ అయినా స్టూడెంట్స్ పాల్గొన్నారు. అదేవిధంగా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీలో నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్2025 ఆల్ ఇండియా లెవెల్ బూట్ క్యాంప్ కార్యక్రమంలో డీన్ అడ్మినిస్ట్రేషన్ డా వై సుబ్బారావు, డీన్ అకాడెమిక్స్ డా పి రవికుమార్, డీన్ డాక్టర్ జి సంజీవ్ రావు, అన్ని డిపార్ట్మెంట్ హెచ్ఓడీలు కో ఆర్డినేటర్ వై శ్రీనివాసరావు, డేటా సైన్స్ డిపార్ట్మెంట్ మరియు హాక్ థాన్కు రిజిస్టర్ అయిన స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, కడియపులంక చిరుసేవాసమితి ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి 70 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడియపులంక పంచాయతీ ఆవరణలో చిరు సేవా సమితి అధ్యక్షులు గద్దం శివ, చిరంజీవి అభిమానులు మధ్య కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాలుగా రక్త దానాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గద్దం శివ మరియు మిత్రబృందాన్ని పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో బీజేపీ ఎంఎల్సి సోము వీర్రాజు, జనసేన రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వై శ్రీనివాస్, కడియపులంక పంచాయతీ ప్రెసిడెంట్ మారిశెట్టి పద్మావతి, మార్గాని ఏడుకొండలు, బొరుసు సుబ్రమణ్యం, బోడపాటి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సుందరకాండ అందరినీ ఆకట్టుకునే చిత్రం

-మూవీ ప్రమోషన్లో సినీహీరో నారా రోహిత్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : 'సుందరకాండ' సినిమా రొమాంటిక్ కామెడీతో కూడిన ఒక మంచి కుటుంబ కథా చిత్రమని హీరో నారా రోహిత్ అన్నారు. వినాయక చవితి రోజున విడుదలయ్యే ఈ సినిమా ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందన్నారు. వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించిన సుందరకాండ చిత్రం ఈ నెల 27న వినాయక చవితి పండగ రోజున విడుదలవుతున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్ లో భాగంగా రాజమండ్రి విచ్చేసింది. ఈసందర్భంగా శనివారం స్థానిక హోటల్ షెల్టన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారా రోహిత్ మాట్లాడుతూ, సినిమా విశేషాలను పంచుకున్నారు. 'సుందరకాండ' చిత్రం అందరి హృదయాలను తాకుతుందన్నారు. కుటుంబ సమేతంగా చూసి అందరూ ఆనందించాలని కోరారు. ఈసినిమాలో 'ప్రదీశ్' డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీగా కెమెరా పనితనం చూపించాడని , లియోన్ జేమ్స్ సంగీతం ఆకట్టుకుంటుందని నారా రోహిత్ చెప్పారు. కథానాయిక శ్రీదేవి విజయ్ కుమార్ మాట్లాడుతూ, చాలా రోజుల విరామం తర్వాత నటిస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని సంతోషం వ్యక్తంచేసారు. ఈ సినిమాలో పాటలు చాలా అందంగా వచ్చాయన్నారు కామెడీతో కూడిన ఈ ప్రేమకథా చిత్రం అందరి హృదయాలను టచ్ చేస్తుందన్నారు. మరో కథానాయిక 'విర్తి వాఘని' మాట్లాడుతూ, మంచి కథతో రూపొందించిన ఈ చిత్రం తప్పకుండా అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. నిర్మాత సంతోష్ మాట్లాడుతూ సుందరకాండ సినిమాలో రఘుబాబు, అజయ్, నరేష్, సత్య తదితరులు నటించారని ,ఈ సినిమాను ఆదరించి, తమను ఆశీర్వదించాలని ఆయన ప్రేక్షకులను కోరారు

ప్రతీ విద్యార్థి అంతరిక్ష పరిశోధనా జిజ్ఞాసను కలిగి ఉండాలి

విశాలాంధ్ర - రాజోలు : మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ పివివి వర ప్రసాద్ మాట్లాడుతూ ఆగస్టు 23,2023న చంద్రుని ఉపరితలంపై విక్రమ్ ల్యాండర్ను సురక్షితంగా మరియు సాఫ్ట్-ల్యాండింగ్ను సాధించిందని, దీనితో, భారతదేశం చంద్రునిపై దిగిన నాల్గవ దేశంగా మరియు చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతం దగ్గర మొదటగా దిగిన దేశంగా అవతరించిందని విద్యార్థులకు తెలిపారు. సాఫ్ట్-ల్యాండింగ్ తర్వాత ప్రజ్ఞాన్ రోవర్ విజయవంతంగా మోహరించబడిందని. ల్యాండింగ్ సైట్కు 'శివశక్తి' పాయింట్ (స్టేటియో శివశక్తి) అని పేరు పెట్టారని అప్పటినుంచి ఆగస్టు 23ని "జాతీయ అంతరిక్ష దినోత్సవం"గా జరుపుకుంటుందని, భారతదేశం తన నాల్గవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఈరోజు ఆగస్టు 23, 2025న జరుపుకుంటుందని వివరించారు. అలాగే ప్రతీ విద్యార్థి అంతరిక్ష పరిశోధన పై ఆసక్తిని కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన రాకెట్, వ్యోమగామి నమూనాలను చూపరులను ఆకట్టుకున్నాయి.

బొద్దన్నపల్లిలో మంత్రి పార్థసారథి పర్యటన

విశాలాంధ్ర - అగిరిపల్లి : స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో పాల్గొనేందుకు అగిరిపల్లి మండలం శోభనాపురం శివారు బొద్దన్నపల్లికి చేరుకున్న రాష్ట్ర గృహ నిర్మాణ, సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ప్రజలు మంత్రికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. గ్రామ సచి వాలయం నుండి శివాలయం వరకు ఉన్న రోడ్డు అధ్వాన్న పరిస్థితిలో ఉందని, గ్రామంలో డ్రైనేజీ సక్రమంగా లేక మురు గు నిల్వ ఉంది దోమలు వ్యాప్తి ఎక్కువగా ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యపై మంత్రి వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులు, డ్రైన్ల మరమ్మత్తులపై వెంటనే ప్రతిపా దనలు సిద్ధం చేయాలనీ, అదేవిధంగా గ్రామంలోని డ్రైన్లు అన్ని పూడిక తీయాలని, డ్రైన్లలో దోమల వ్యాప్తి జరగకుండా ఆయిల్ బాల్స్ వేయాలని అధికారులను మంత్రి ఆదేశిం చారు. అదేవిధంగా గ్రామంలో దోమల వ్యాప్తి నివారణకు ఫాగ్గింగ్ చేయించాలని, రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి

వెంట నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ భార్గవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యామిని కృష్ణప్రియ, స్థానిక ప్రముఖులు వేణు, పాల్గొన్నారు.

అవినీతి ఉద్యోగిపై ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : అవి నీతి ఉద్యోగిపై ప్రభుత్వ యంత్రాంగం చర్య లు తీసుకోరు అని మండలంలో అంకాల గూడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు కూనపోము రాజారత్నం ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో బోడిగూడెం గ్రామ వీఆర్వోగా పనిచేసిన ఎన్ రాజేశ్వర రావు గ్రామంలో కొంతమంది నిరుపేదల దగ్గర డబ్బులు తీసుకుని వారికి సంబంధించిన పనులు చేయ లేదని ఆయన అవినీతి ఆరో పణలను వెలికి తీసి గత సంవత్సరం 2024లో కొయ్యల గూడెం తహశీల్దార్ వారికి, జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజన్ అధికారికి, ఏలూరు కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, అతనిపై ఎంక్వయిరీ చేయాలని కలెక్టర్ వారు జంగారెడ్డిగూడెం ఆర్డీఓ వారికి ఉత్తర్వు లు జారీ జేయడంతో, కొయ్యలగూడెం తహశీల్దార్ కార్యాలయ అధికారులు బోడిగూడెం, అం కాల గూడెం గ్రామాలలో ఎంక్వయిరీ చేసి విఆర్ఓ పై వచ్చిన ఆరోపణలు అన్ని నిజమే నని రిపోర్టు తెల్చి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, అతనిపై ఎటువంటి చర్యలు తీసు కోకపోవడంతో పత్రికలు, టీవీ చానల్స్ ద్వారా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్టు రాజారత్నం తెలిపారు. ఇదే పొరపాటు ఎస్సీ, ఎస్టీ దళిత సామాజిక వర్గాల వారిపై జరిగితే వారిని సస్పెండ్ చేసేవారని, రాజకీయ ఒత్తిళ్లకు వారి ప్రలోభా లకు లోబడి ప్రశ్నార్థకరంగా మారిం దని దీనిలో ఉన్న అంతర్యం ఏమిటో తెలియటం లేదని, అవినీతి వీఆర్వో అయినా రాజేశ్వరరావు పై ఉన్నత అధికా రులు తగు చర్యలు తీసుకోవాలని రాజారత్నం పేర్కొన్నారు.

బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించిన సీనియర్ జడ్జి

విశాలాంధ్ర - తూర్పు గోదావరి : తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్. శ్రీ లక్ష్మి శనివారం ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించి వసతులు, సౌకర్యాలను సమీక్షించారు. ఆమె అక్కడ ఉన్న బాలురతో మాట్లాడి వారి పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, వ్యస నాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ విద్యలో దృష్టి పెట్టాలని సూచిం చారు. క్రమశిక్షణ, సహనం వంటి లక్షణాలు వ్యక్తిత్వ అభివృద్ధికి అత్యంత అవ సరమని, వాటిని అలవర్చుకుంటే మంచి స్థాయికి చేరుకోవచ్చని ఆమె తెలియ చేశారు. అదే విధంగా ఉచిత న్యాయ సహాయం పొందడం ప్రతి ఒక్కరి హక్కు అని ఆమె స్పష్టం చేశారు. వసతి గృహంలో ఎటువంటి సమస్యలు ఉన్నా లేదా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను నేరుగా సంప్రదించమని డిఎల్ఎస్ఎ కార్యదర్శి సూచించారు.

తొలగించిన దివ్యాంగుల పింఛన్లు కొనసాగించాలి

విశాలాంధ్ర - కడియం : తొలగిం చిన దివ్యాంగుల పింఛన్లు కొనసాగిం చాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు పలివెల రాజు డిమాండ్ చేశారు. శనివారం పలివెల రాజు అధ్యక్ష తన ధవలేశ్వరంలో దివ్యాంగుల సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ కార్యదర్శి ముత్యాల పోసి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టుకతో వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగుల వైకల్య శాతం తగ్గించడం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దివ్యాంగులపై నిరంకుశంగా వ్యవహ రిస్తుందని ఆరోపించారు. రద్దు చేసిన దివ్యాంగుల పింఛన్లు కొనసాగించాలని, పుట్టుకతో వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగుల వైకల్య శాతాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ ఈనెల 25 తేదీన రాజమహేంద్రవరం కలెక్టరేట్ వద్ద దివ్యాంగులు తో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఈకార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలు 98496 40432 , 98661 88321 , 99124 95088 నెంబర్ల కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. ఈకార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం తిరుపతిరావు(అను), దివ్యాంగుల విభాగం జిల్లా సబ్బెళ్ళ విజయ దుర్గ రెడ్డి, రూరల్ నియోజకవర్గ అధ్యక్షుడు కెవిఆర్ సాగర్, ఆల్ ఇండియా డిజేబుల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఖండెల్లి రజనీకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదం పకీర్, రూరల్ అధ్యక్షుడు అల్లం పుష్పరం, మహిళా అధ్యక్షురాలు బసనబోయిన దుర్గ పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివాస్

విశాలాంధ్ర- ఉంగుటూరు : ప్రతి ప్రభుత్వ కార్యాలయం అందంగా పరిశుభ్రంగా తీర్చిది ద్దాలని ఉంగుటూరు ఎంపీడీవో మనోజ్ అన్నారు. శనివారం నారాయణపురం సచివాలయం వన్ వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు ఈ కార్యక్రమములో భాగస్వామ్యం కావాలన్నారు. గ్రామ సర్పంచి దిడ్ల అలకనంద శ్రీనివాస్, కార్యదర్శి విజయ్ కుమార్ , వార్డు సభ్యుడు నేకూరి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పరిశు భ్రతతోనే ప్రజా ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘలాదేవి తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పరింపూడి పంచాయతీ కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని కచ్చా డ్రైన్ పూడికలు తీయించి, బ్లీచింగ్ చెల్లించారు. గ్రామాన్ని పరిశు భ్రంగా ఉంచాలని, ఇంటిలో వాడిన చెత్త బయట వేరాదని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా పంచాయతీ బండి వచ్చినప్పుడే బండిలో వేయాలని పరిశు భ్రతను పాటించాలని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోటెత్తిన వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శని వారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువ జామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శ నాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్‌రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. మజ్జిగ, ప్రసాద వితరణ, అన్న దానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. శనివారం స్వామి వారి ఆదాయం రూ.55,60,552/-లు సాయంత్రం 6:30 గంటల వరకు వచ్చిన ఆదాయం. పి శ్రీకర్, కొత్తపేట ఆర్డీవో, డి అఖిల, ఆర్డీవో రామచంద్రపురం స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అల రించాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సూపరైంట్ పి రాంబాబు వర్మ, రాపాక శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, వచ్చిన భక్తు లకు ఇబ్బందులు తలెత్తకుండా సిఐ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్ రాము తన సిబ్బంది పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

మణిబాబుకు పలువురు సత్కారం

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబుని జగ్గంపేట పల్లపు వీధి రైతు కూలీ సంఘం అధ్యక్షులు బందారు నాని, మండల పరిధిలోని వెంగయమ్మపురం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వల్లిపస్వరం, అప్పన వీరబాబు తదితరులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా బందారు నాని మాట్లా డుతూ మా అభిమాన యువ నాయకులు జీను మణిబాబు జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా ఆయన మర్యాదపరంగా కలిసి సత్కరించామని ఆయన నాయకత్వంలో పనిచేసే మండలంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేసి ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందవలసిన సంక్షేమ కార్యక్రమాలు అందించే చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లు సత్తిబాబు, సుంకర పాపారావు, గునుకుల బాలాజీ, నున్నం గోవిందు, డెక్క శ్రీను, కొల్లు అప్పారావు, డెక్కా సత్తిబాబు, సుంకర శ్రీను, మాసవరపు కృష్ణ, డెక్క కృష్ణ, డెక్కా రాంబాబు, కాసా సత్తిబాబు, పి శివ, రాహుల్, వే న్నపు రాజు, ఆదిమూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం జిల్లా కేంద్రం కోసం పోరాడుదాం

విశాలాంధ్ర - నరసాపురం : నరసాపురం జిల్లా కేంద్రం చెయ్యాలని కోరుతూ నరసాపురం మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు అధ్వర్యంలో ప్రజా, వ్యాపార, న్యాయవాద, ఐఎంఎ సంఘాలు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. దీనిలో భాగంగా రాయపేట నుంచి పట్టణం లో పలు వీధులు గుండా బైక్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు, వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బ్రిటీష్ హయం నుంచి నరసాపురం సబ్ డివిజన్ కేంద్రంగా ఉందన్నారు. నరసాపురంలో అన్ని శాఖల సబ్ డివిజన్ కార్యాలయాలు ఉన్నాయిని, వాటిని జిల్లా కార్యాలయలుగా అప్ గ్రేడ్ చెయ్యవచ్చని అన్నారు. దానికి సంబంధించిన స్థలాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. దీంతో ప్రభుత్వానికి అదనపు ఖర్చు ఉండదని అన్నారు. తీర ప్రాంతంలో ఉన్న 5 సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో నాలుగు జిల్లా కేంద్రాలుగా మారాయిని, వాటి మధ్యలో ఉన్న నరసాపురం సబ్ డివిజన్ కి మాత్రం అన్యాయం చేశారన్నారు. 19 కిలోమీటర్ల తీర ప్రాంతం విస్తరించి, మూడు జిల్లాలకు అను సం ధానం చేస్తూ జాతీయ రహదారి 216, త్వరలో రాబోవు కోటిపల్లి రైల్వే లైన్ తో రైల్వే జంక్షన్‌గా మారుతుందన్నారు. నరసాపురం పట్టణం కు జిల్లాలో 7 నియోజకవర్గాల్లో 3 నరసాపురానికి సమీపంలో దూరంలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో పార్లమెంటు స్థానాలు ఏర్పడినప్పటి నుంచి నరసాపురం లోక్ సభ ఏర్పడింది. అంతటి చరిత్ర ఈ సబ్ డివిజన్‌కి ఉంది. నరసాపురం మాత్రం గత వైసిపి ప్రభుత్వ ఎమ్మెల్యే ముదు నూరి ప్రసాదరాజు వ్యక్తిగత స్వలాభం కోసం జిల్లా కేంద్రాన్ని భీమవరం తరలిం చారన్నారు. ఈ విషయం ఒక సమావేశంలో అప్పటి భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ని మంత్రి పదవి కావాలా, జిల్లా కేంద్రం కావాలా అంటే జిల్లా కేంద్రం కావాలన్నారని అందుకే భీమవరం జిల్లా కేంద్రం చేశామని స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్ తెలియజేసిన విషయం విధితమే నన్నారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే వ్యక్తిగత స్వలాభం కోసం భౌగోలికంగా అన్ని అర్హతలు ఉన్న నరసాపురానికి జిల్లా కేంద్రం రాకుండా పోయిందన్నారు. ఆనాడు నరసాపురం జిల్లా కేంద్రం కోసం అన్ని సంఘాలు, అన్ని పార్టీలు ప్రజలంతా ఒక్కటై ధర్నాలు, నిరసనలు రిలే దీక్షలు, ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి పోరాడిన ప్రభుత్వం స్పందించకుండా అడ్డగోలుగా జిల్లా కేంద్రం మార్చారని ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే జిల్లా కేంద్రం ఒక్కటే పరిష్కారమని అన్నారు.

చమురు సంస్థలతో తేలిపోతున్న మత్స్యసంపద

- మత్స్యకార గ్రామాలలో ప్రస్తుత పరిస్థితిపై ఆందోళన
- నీటిలో తేలిపోతున్న చేపలు
- తగిన న్యాయం చెయ్యకపోతే చమురు సంస్థలను స్తంభింప చేస్తాం

విశాలాంధ్ర - తాళ్లరేవు : కేజీ బేసిన్లో చమురు సంస్థల కార్యకలాపాలు వల్ల మత్ససంపద మృత్యువాత చెందడంతో మత్సకారుల కుటుంబాల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. యానాం శివారు ఐలాండ్ నెంబర్ 3లో ఓఎన్జిసి పైప్ లైన్ లీక్ అవి అగ్ని ప్రమాదం సంభవించిన తర్వాత గత రెండు రోజులు నుండి గోదావరి, సముద్ర తీర ప్రాంతాల్లో చేపలు కుప్పల కుప్పలుగా చనిపోతున్నాయి. దీంతో తాళ్ళరేవు మండలం పరిధిలోని గాడి మొగ, లక్ష్మీపతి పురం, పెద్దవలసల, చిన్న వలసల గ్రామాలకు చెందిన మత్సకార గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువత శనివారం మధ్యాహ్నాం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా చమురు సంస్థల కార్యకలాపాల వల్ల ఎదురౌతున్న ఇబ్బందులు గురించి చర్చించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ చమురు సంస్థల పైప్ లైన్ నుండి గ్యాస్తో పాటుగా చమురు కూడా లీక్ కావడంతో సముద్ర తీరప్రాంతంలో మత్స సంపద తేలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన రోజు నుండి చేపలు కుప్పలుగా తేలి చనిపోతున్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఓఎన్జిసి, రిలయన్స్ కార్యకలాపాలు వల్ల తమ ప్రాంతంలో వేట జీవనాధారంగా బ్రతికే మత్స్యకారులు జీవనోపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి, సముద్ర జలాలలో పూర్తిగా చమురు సంస్థల గ్యాస్, ఆయిల్లు కలుషితమవడం వల్ల పెను మార్పులు చోటు చేసుకున్నాయి అన్నారు. కలుషిత నీరు వల్ల ఎన్నడూ లేని విధంగా 8 అడుగులు లోతులో ఉండే వింగిలాయి చేపలు, పీతలు కూడా చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిపై సంబంధిత చమురు సంస్థలు స్పందించి మత్స్యకారులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బ రాజు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాదిర్ దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. దీనిపై ప్రభుత్వం స్పందించి మత్సకారులకు తగని న్యాయం చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. చమర సంస్థలు స్పందించక పోతే కార్యకలాపాలను స్తంభింపచేసి తగిన న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గాడి మొగ, లక్ష్మీపతి పురం, పెద్దవలసల, చిన్న వలసల నాలుగు గ్రామాల గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : వచ్చేనెల ఒకటో తేదీన జిల్లాలో ప్రారంభం కానున్న రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సారథ్యం పేరిట పర్యటన నేపథ్యంలో కార్యకర్తలను సమాయాత్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా రాజమండ్రి రూరల్ కాతేరు పంచాయతీ పరిధిలోని శాంతినగర్ లో, అచ్చుల కళ్యాణ్ మండపంలో 1వ మండల అధ్యక్షులు నాగల శివ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పోలింగ్ బూత్, కార్యకర్తలతో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు సమావేశమయ్యారు. అభిప్రాయ సేకరణ నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి పలు సూచనలు చేశారు. సోము మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తలకు పార్టీలు ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్, యానాపు ఏసు , జిల్లా ఉపాధ్యక్షులు బండి ప్రసాద్, స్వామి సూర్యకిరణ్ , పడాల హత్తిరామ్, కాలెపు సత్య సాయిరాం, మండల జనరల్ సెక్రెటరీ సురేష్ , ఆకుల నరసవేని, విపత్తు జ్యోతి, రాయుడు సత్యనారాయణ, సోము సతీష్, దంటు సత్యనారా యణ, ఉందుర్తి సుషేశ్వరరావు, పోసుపో విజయరావు, అడపాక నాగమణి, మల్లివలస రాంబాబు, పి నాగేశ్వరావు కే రాజు, పి రవి, శ్రీనివాస్, పొడి చంటి, పిన్నమరెడ్డి నారాయణ రావు, ఇప్పర్తి జ్యోతి, కండిల్ల రామారావు, మండలంలోని కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఆనందరావుకు జేపసి కార్యవర్గం అభినందన

విశాలాంధ్ర - అమలాపురం : శాసన సభ్యుడుగా ఎన్నికైనప్పటీ నుంచి అమలాపురం అభి వృద్ధికి అహర్నిశలు కృషి చేస్తన్న ఆనందరావుని కోనసీమ జేఏసి కార్యవర్గం అభినందించింది. అమలాపురం పట్టణానికి ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్క రించడంలో భాగంగా ఈదరిపల్లి వద్ద వంతెన నిర్మించడంలోనూ, నియోజక వర్గంలో పలు రోడ్డులు వేయంచడంలోనూ, పట్టణాన్ని ఆధునీకరణ చేయడం లోనూ, నియోజకవర్గం యందులి పలు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి కృషి చేయడంలోనూ ఆయన చేస్తున్న ప్రయత్నాలను కొనియాడారు. ముఖ్యంగా కోనసీమ యందలి పేద విద్యార్థిని, విద్యార్థులకు మేలు చేకూర్చేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తీసుకురావడంలో అయిన కృషి ఎనలేదని వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏను సత్కరించారు. చైర్మెన్ విఎస్ దివాకర్, కన్వీనర్ బండారు రామ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు మంత్రిప్రగడ వేణుగోపాల్, డా రాయుడు శ్రీరామ చంద్రమూర్తి, మడికి శ్రీరాములు, వక్కలంక శ్రీనివాస్, అన్యం రాంబాబు, టీ సుందరమయ్య, నంద్యాల నాయుడు, కరాటం ప్రవీణ్, కార్టూనిస్ట్ రాము తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎంపీడీవోగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం డిప్యూటీ ఎంపీడీవోగా ఎం శ్రీనివాసరావు భాద్యతలు చేపట్టారు. ఈయన రాయవరం మండలం నుండి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన జి కృష్ణ ఇటీవల పదవీ విరమణ చెందడంతో ఈ పోస్టు ఖాళీ అయింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు మాట్లాడుతూ రావులపాలెం మండల పరిధిలో అన్ని గ్రామ పంచాయతీలపై అవగాహన కలిగించుకుని ఆయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు తాగునీరు, వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా జరిగేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీనివాసరావును పలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు కలుసుకుని పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు.

అంతరిక్ష రంగంలో ప్రపంచ దేశాలకు పోటీగా భారత్ నిలుస్తుంది

విశాలాంధ్ర - నిడదవోలు : అంతరిక్ష రంగంలో ప్రపంచ దేశాలకు పోటీగా భారత్ నిలుస్తుందని కుంచాల కైవల్య రెడ్డి అన్నారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెం వికాస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాతీయ అంతరిక్ష దినోత్సవంలో ప్రతిష్టాత్మక నాసా ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్ ను పూర్తి చేసిన కుంచాల కైవల్య రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అతిథి ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. కౌసల్య రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోని పెద్ద దేశాలకు దీటుగా అంతరిక్ష రంగంలో భారత్ సత్తా చాటుతుందన్నారు. ఇస్రో ఆవిర్భావం , సాధించిన విజయాలు అంతరిక్ష రంగంలో మన దేశం ప్రపంచానికి ఏవిధంగా ఆదర్శంగా నిలుస్తుందో కైవల్య వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ యం.నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శికే. శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

రంగా విగ్రహానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - కలిదిండి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి. మోహనరంగా విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని. శ్రీనివాస్ పాలాభిషేకం చేసే శుద్ధి చేశారు. శనివారం కలిదిండి సెంటర్ లో ఉన్న మాజీ శాసనసభ్యులు వంగవీటి మోహనరంగా శుక్రవారం అర్ధరాత్రి రంగా విగ్రహానికి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ముసుగు ధరించి పేడ రాసి అవమాన పరిచారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేసారు. ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు సమాజంలో అల్లర్లు లేపటానికి కావాలని ఒక సామాజిక వర్గాన్ని ఉసుగొలపటానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిని ఉపేక్షించబోనని వీలైనంత త్వరగా దోషులను పట్టుకుని నడిరోడ్డు పై నడిపించి తగిన బుద్ధి చెప్తానని అన్నారు. రంగా అభిమానులు శాంతం వహించాలని దొషులు ఎవరైనా వదిలిపెట్టేది లేదని వారికి తగిన శిక్ష పడేలా చెయ్యటం నా బాధ్యత అని రాబోయే కాలంలో ఎవరైనా ఇలాంటి పనులు చెయ్యాలంటే వెన్నులో వణుకుపుట్టేల చేస్తాను అని అన్నారు. ఆయన ఒక కులానికే నాయకుడు కాదు బడుగు బలహీన వర్గాల వారందరికీ నాయకుడేనని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకి సంబంధించిన నాయకుడు మన వంగవీటి మోహన రంగా అని తెలిపారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోకల. జోగిరాజు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఆంద్రాజు. శ్రీనివాసరావు, కాళ్ల పాలెం బుజ్జి, చిట్టూరి. రవీంద్ర, బాబి, శ్రీనివాసరావు, గుడివాడ. ఫణి, జాన్ రాజు పాల్గొన్నారు.

అప్పారావుపేట పంచాయతీ కార్యదర్శి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక

విశాలాంధ్ర- ఉంగుటూరు: అన్నీ అనుకూలంగా ఉండి తెగ చదివినా, కోచింగ్ సెంటర్లకి లక్షలాది రూపాయలు వెచ్చించినా డీఎస్సీ ఉద్యోగం సాధించడం అసాధ్యం అంటుంటారు. ఆటువంటిది ఆమె కష్టాల కొలిమినుండి బయట పడడానికి చదువే ఉపాయమని నమ్మి,, పట్టుదల తో చదివి తొలుత పంచాయితీ కార్యదర్శి కొలువు సాధించింది. ఆ ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ ఉపాధ్యాయ ఎంపిక కోసం అలుపెరుగక చదివింది. 2025 డీఎస్సీ లో ఏకంగా 3 టీచర్ కొలువులు ఏక కాలంలో సాధించిన ఓ పంచాయితీ కార్యదర్శి విజయ గాథ ఇది. ఉంగుటూరు మండలం అప్పారావు పేట పంచాయితీ కార్యదర్శి గా పని చేస్తున్న అల్లు సుధా రాణి కి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. సుధారాణి తొలుత ఉంగుటూరు మండలం యర్ర మిల్లి పాడు గ్రేడ్ 5 గ్రామ సచివాలయ కార్యదర్శి పనిచేసి అప్పారావు పేట కార్యదర్శిగా బదిలీపై వెల్లారు. ఉన్నత ఉద్యోగుల విజయం సాధించాలని లక్ష్యంతో ఉద్యోగానికి సెలవు పెట్టి పోటీ పరీక్షలపై దృష్టి పెట్టి విజ యం సాధించారు. సుధారాణి స్వగ్రామం ఏలూరు. ఏపీ డీఎస్సీ లో ఏలూరు జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ కు జిల్లా స్థాయిలో 4 వ ర్యాంక్ ,పీజీటీ 6 వ ర్యాంక్, టీజీటీ లో 17 వ ర్యాంక్ సాధించారు.ఎంతో కష్టపడి చదివి ఈ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సుధారాణిని ఉంగుటూరు ఎంపీడీవో జి ఆర్ మనోజ్, మండలంలో పంచాయితీ కార్యదర్శులు,సచివాలయం ఉద్యోగులు, ప్రజా ప్రతిని ధులు శనివారం అభినందించారు. తల్లి అంగన్వాడి టీచర్, భర్త చనిపోయారు. ఇంటర్ చదివే కుమారుడు ఉన్నారు.చిన్నప్పటి నుండి ఎంతో కష్టాలు పడింది. మూడు ఉద్యోగాలు రావడం చాలా సంతోషంగా ఉందని సుధారాణి విశాలాంధ్రకు తెలిపారు. పట్టుదల, కృషి ఉంటే కష్టానికి తగ్గ ప్రతిఫలం ఎప్పుడు ఉంటుం దన్నారు.మొదటి సారి రాసినప్పుడు తృటిలో జాబ్ పోయినది..కానీ ఇప్పుడు రావడం వలన తన జీవిత లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. పాఠశాల విద్య పై ఉన్న మక్కువతో విద్యార్థులను అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని ఉద్దేశ్యంతో స్కూల్ అసిస్టెంట్ గా జాయిన్ అవుతాను అన్నారు కుటుంబం ఇచ్చిన ప్రోత్సాహంతోనే తాను ఈ విజయం సాధించాను అన్నారు. తనకు అన్ని విధాలా సహకరించిన ఎంపిడిఓ, ఈవోపీఆర్డి ,మండల పరిషత్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు సుధారాణి తెలిపారు.